ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త

ఆదివారం 03, ఆగష్టు 2025 | 16 పేజీలు





# భద్రాద్రి దేవస్థాన ఈవో ఎల్.రమాదేవి బదిలీ

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి బదిలీ

2వ పేజీలో...

- సెంట్రల్ లైటింగ్ తొలిమంజూరీయే లోపభూయిష్టం
- టెక్నికల్ శాంక్షన్లు లేకుండానే హంగామా
- "ఆది" శ్రమతో తొలగిపోతున్న విఘ్నాలు
- అదనపు మంజూరీల్లో "పొంగులేటి" చేయూత
- పనుల పురోగతి క్రమంలో అవస్థలు అనివార్యం
- పట్టణమంతా దుమ్ముదుమ్ము
- గత ప్రభుత్వ పొంతనలేని నిర్ణయాలే ఇందుకు కారణమా
- ఖమ్మం రోడ్‌లో విస్తరణ పొడిగింపు
- మరిన్ని అదనపు నిధులకోసం నేతల ప్రయత్నాలు



# ఆధునీకరణకు.. అష్ట కష్టాలు



## వ్యతిరేక ప్రచారాన్ని నమ్మవద్దు : జూపల్లి రమేష్


పట్టణ సుందరీకరణ పనుల్లో గత ప్రభుత్వ పాలనాపర అనుమతుల లోపాలవల్లనే జాప్యం జరుగుతున్నది, ప్రజలు అన్నిరకాలుగా అవస్థలు పడుతున్నది నిజం. ఐతే దీన్ని కాంగ్రెస్ పార్టీకి అంటగట్టే ప్రయత్నాలు సాగుతు న్నాయి. ఇది పూర్తి అవాస్తవం. కేవలం ఓ లీడర్‌కోసమే ఈరహదారి అంటూ పట్టణ ప్రముఖులు కొందరు మాట్లాడుతున్నారు. మరి వీళ్లు రేపొద్దున్న దీనిమీద నడవరా. నాయకులొక్కరే వాడుకుంటారా. ఇవన్నీ పరిపక్వతలేని ఉక్రోషపు మాటలు. ఇదేమీ లీడర్ల ఇంట్లో పెళ్ళికాదు. ప్రజలందరి ప్రయోజనాలకోసం సాగుతున్న మహాయజ్ఞం. ప్రజలంతా కాస్త ఓపిక పడితే ఈ ప్రతిఫలాలను మన తర్వాతి తరాలకూ అందించినవారమవుతాము. కావాలని నిందలువేసే వారిని నమ్మవద్దని కోరుతున్నా.

## "పేట" సుందరీకరణలో పెనుసవాళ్ళు

2వ పేజీలో...

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**


గత బిఆర్ఎస్ హయాంలో పేట నియోజకవర్గ ప్రధాన స్థానమైన అశ్వారావుపేటని ఆధునీకరించేందుకు అప్పటి శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు సాధించిన కృషికి., ఈ వ్యాసం ప్రారంభించే ముందు మనమంతా ప్రత్యేక ధన్యవాదాలర్పించి తీరాల్సిందే. షుమారు రూ.25కోట్ల అంచనాలతో భద్రాచలం రోడ్ మొదలుకుని ఇటు ఖమ్మం, అటు రాజమండ్రి మార్గాల్లో సెంట్రల్ లైటింగ్, మధ్యలో డివైడర్, దీంతోపాటు ఉన్నదారిని వెడల్పు చేయడం వంటి మహోన్నత ఆశయంతో., నాగేశ్వరరావు



16 లో..

# అక్రమాలకు అడ్డాగా డిఎం అండ్ హెచ్ఓ కార్యాలయం

- డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్టిఐ కమీషనర్
- ఆర్టిఐ కమీషనర్ తనిఖీకి వస్తున్న విషయం తెలుసుకొని పరారైన అధికారులు



**ఖమ్మం ఆగస్టు 2, ప్రభాత వార్త:**

అవినీతి అక్రమాలకు అడ్డాగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం తయారైంది. పైసలు లేనిదే ఫైలు కదలని పరిస్థితి నెలకొంది. ప్రైవేటు హాస్పటల్లో నిర్వహణలో లోపాలను కొందరు వైద్యానికి శాఖ అధికారులు క్యాష్ గా మలుచుకుంటున్నారు. డి ఎం అండ్ హెచ్ ఓ పేరుతో




16వ పేజీలో...

# ఆపరేషన్ 'సింధూర్' బీజేపీ లబ్ధి కోసమే

- సీఎం రేవంత్ హామీలను అమలు చేయాలి
- భారత్ పాక్ ల మధ్యవర్తిత్వం వహించింది ట్రంప్ కాదని చెప్పలేని స్థితిలో ప్రధాని
- బీహార్ లో ఈసీ తీరు సరిగా లేదని సుప్రీం కోర్టు చెప్పింది

**కొత్తగూడెం, ఆగస్టు 2 – ప్రభాతవార్త:**

ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్ పై చేసిన దాడిని బీజేపీ తన రాజకీయ లబ్ధి కోసమే వాడుకుంటుందని, పెహల్గం దాడిలో పాల్గొన్న వాళ్లలో ఎంత మంది పాకిస్తాన్ ఉగ్రవాదులను చంపారో కేంద్ర ప్రభుత్వం చెప్పలేకపోతుందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆధునీకరణకు అష్టకష్టాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ ని స్వయంగా కలిసి ఆర్డర్ రాబట్టిన సంగతి మరచిపోయేది కాదు. 2022 సంవత్సరం ఆగష్టు సెప్టెంబర్ మాసాల్లో ఇది జరిగింది. ఈ పాతిక కోట్ల నిధులను తొలుత "జిల్లా మినరల్ డెవలెప్‌మెంట్" ఫండ్ కింద చూపించారు. ఎన్నికల సమయంలో రాజకీయ నేతల సహజసిద్ధ అవసరాలదృష్ట్యా ఈ పనులకు టెంకాయా కొట్టేశారు. రెండేళ్ళకు పైగా కాలం కరగిపోయింది. పేట ఆధునీకరణ ఎక్కడిదాకా వచ్చిందని చూసినప్పుడు ఓ రకంగా అనుకున్న వేగంలేదని చెప్పడానికి మొహమాటపడాల్సిన పనిలేదు. ఇంటర్నల్ అప్రోచెస్ వద్ద డ్రెయిన్ గోతులు, ఈ అవసరాలకోసం వేయాల్సిన కల్వర్టుల జాప్యం, ఇలా ఒకటేమిటి చెప్పుకుంటూ పోతే పేజీలు నిండుతాయి. వర్షం పడితే ఫర్వాలేదుగానీ, సాధారణ రోజుల్లో దుమ్ముదుమ్ము. ఈరోడ్‌మీదనే నివాసముండే వారందరి కష్టాలు వర్ణణాతీతం. దీనికితోడు పెదపెద్దగోతులు పడి రవాణాకి విఘాతం ఇక చెప్పేపనిలేదు. ఎంతో ఆర్భాటంగా మొదలైన ఈ సుందరీకరణ ఇలా కుంటుతూ ఎందుకు గెంతుతున్నదో కూడా ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. అదేమిటో చూద్దాం.

### లోపభూయిష్ట మంజూరీలతోనే పెనుసవాళ్ళు

మెచ్చా నాగేశ్వరరావు నానా తంటాలు పడి తెచ్చిన శాంక్షన్లకు ఆదిలోనే హంసపాదులు. టెక్నికల్ శాక్షన్లు లేవు. పైగా జిల్లా మైనింగ్ డెవలెప్‌మెంట్ ఫండ్‌నుంచి వర్కార్డర్ తెచ్చామన్నారు. ఈ విభాగం నుంచి అయితే డబ్బు రెడీగా ఉంటుంది. అందుకని ఏ కాంట్రాక్టరైనా శ్రద్ధగా ఎగబడతారు. ఐతే అనూహ్యంగా ఈ నిధిని మైనింగ్‌నుంచి తీసేసి ఆ డబ్బుని ముల్కలపల్లి, అన్నపురెడ్డిపల్లి మండల హెడ్‌క్వార్టర్లకు పట్టుకుపోయారు. అశ్వారావుపేట ప్రతిష్ఠాత్మక సెంట్రల్ లైటింగ్ శాంక్షన్‌ని మాత్రం "ప్లాన్" కిందకి తోసేశారు. ఇక్కడ డబ్బులుండవు. పనులు చేయడానికి ఎవరూ ముందుకు రారు. ఎన్నికలముందు టెంకాయలు కొట్టడమే గానీ, ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా అయోమయమే తప్ప ఏముంటుంది. ఏ కాంట్రాక్టరూ ముందుకు రాలేదు. ఆమాటకొస్తే బిఆర్ఎస్ టైంలో ఎంపికైన గుత్తేదారే చేతులెత్తేశారు. కాంగ్రెస్ వచ్చాక ఎంఎల్ఏ జారె ఆదినారాయణ అనేకమార్లు ఈవిషయమై ఆర్‌అండ్‌బిని నిలబెట్టడం., వారేమో.,బిఆర్ఎస్ నాటి కాంట్రాక్టర్‌కి నోటీసులివ్వడం ఇదంతా కొన్ని నెల్లపాటు సాగింది. చివరికి మరోదారి లేక కొత్త గుత్తేదారుని బతిమాలి బామాలి రంగంలోకి దింపారు. అక్కడేమో డబ్బుల్లేవు. ఇంతకుమించి ఎవరైనా ఏం చేస్తారు.

### గోరుచుట్టుపై రోకలిపోటు

బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ ఆధునీకరణ అంశంలో కేవలం మధ్యలో డివైడర్ దీంతోపాటు ఇప్పుడెంతైతే తారు రోడ్ ఉందో అంతవరకే కొత్త లెయర్లు వేసేందుకు మాత్రమే అంచనా వేసి వదిలేశారు. భద్రాచలం రోడ్‌లో కనీసం ఈ పనైనా చేయడానికి ఆ అరకొర నిధులతో అసలు సాధ్యం కానేకాదు. ఈ మార్గంలో రహదారిని విస్తరించాలంటే విద్యుత్‌లైన్లు మార్చాలి. అందుకు రూ.98లక్షలు కావాలి. శాంక్షన్లో ఈ ఖర్చుకి ఠికాణా లేదు. అంతేకాదు రోడ్‌కింద మిషన్‌బగీరథ, అలానే గ్రామపంచాయతీ వారి మంచినీటి పైపులున్నాయి. వాటిని పక్కకి తరలిస్తే తప్ప రోడ్‌ని తవ్వేసి పనులు చేయలేరు. వీటికోసం మరో పాతిక లక్షలు కావాలి. శాంక్షన్లో ఈ నిధులు ఎవరిస్తారో చెప్పలేదు. మరి ఇదంతా చేయకుండా బుడాబుడా ఏదో మంజూరీ తెచ్చేశామంటే కుదురుతుందా. పట్టణ సుందరీకరణకు ఈ పొంతనలేని నిర్ణయాలు గోరుచుట్టుపై రోకలిపోటులా మారి విఘ్నాలు తెచ్చిపెట్టాయి.

### ఆటంకాలు అధిగమిస్తున్న జారె

ఇన్ని సమస్యలతో నత్త కాదు అంతకన్నా మెల్లిగానే పనులు సాగుతుండగా, ఎంఎల్ఏ జారె ఆదినారాయణ మాత్రం మంత్రి పొంగులేటి చేయూతతో విఘ్నాలను అధిగమిస్తున్నారు. ప్రభాతవార్తతో ఆయనే స్వయంగా ఈ విషయాన్ని చెప్పారు. భద్రాచలం రోడ్‌లో విద్యుత్‌లైన్ల మార్పిడి, మంచినీటి పైపుల స్థానచలన ఖర్చులకు కోటి రూపాయలు మొన్న 30వతేదీన శాంక్షన్ ఇచ్చారు. ఇందుకోసం తాను చాలా కష్టపడాల్సివచ్చిందని ఆది వివరించారు. ఖమ్మం రోడ్‌లో వికెడివి కళాశాల దాకా 600 మీటర్ల పొడవున డివైడర్‌ని ముందుకు తీసుకువెళ్ళేందుకు వర్కింగ్ ఎస్టిమేషన్ సిద్ధమైంది. పనులు మొదలెట్టారు. అంతేకాదు భద్రాచలం రోడ్‌లో డివైడర్‌కీ.,డ్రెయిన్‌కీ మధ్యలో మొత్తం తారు రోడ్ వేసేందుకు, ఈ పనులు పటిష్ఠంగా ఉండేందుకు, 7అంగుళాల వెట్‌మిక్స్, 10అంగుళాల ఎస్‌బిబిసి ప్లస్ బిసి, పై మూడంగుళాలు బిటి మొత్తం 20అంగుళాలకు పైగా మందంతో రోడ్ నిర్మాణం పూర్తిచేయనున్నారు. తొలుత బిఆర్ఎస్ ఇచ్చింది కేవలం డివైడర్‌తో పాటు డ్రెయిన్ మాత్రమే. ఈ మధ్యలో పూర్తి తారు వేసేందుకు అందులో అవకాశం లేదు. కాగా ఈ మార్గంలో పూర్తి నాల్గులైన్ల రహదారి నాణ్యతతో కూడినదాన్ని ప్రజలకు అందించేందుకు మరో.6కోట్ల అదనపు అంచనాలు సిద్ధమవుతున్నాయి. ఈ సందర్భంగా ఎంఎల్ఏ జారె ప్రభాతవార్తతో మాట్లాడుతూ.,సాధ్యమైనంత త్వరలో ఈ సుందరీకరణని ప్రజలకు అందించేందుకు అలుపెరుగని శ్రమ చేస్తున్నానని, తొలి మంజూరీల్లోని లోపభూయిష్ట నిర్ణయాలే ఈ జాప్యానికీ, ప్రజల అసౌకర్యానికీ కారణమైందని, కాస్త ఓపిక పడితే తర్వాత అంతా సుఖపడవచ్చని ఆయన సూచించారు.

# భద్రాద్రి దేవస్థాన ఈవో ఎల్.రమాదేవి బదిలీ

**(మొదటి పేజీ తరువాయి..)**

అయ్యారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి లోకేష్‌కుమార్ డీ.ఎస్ పేరిట అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. కాగా ... 2023 ఫిబ్రవరి 16న భద్రాద్రి దేవస్థానం ఈవోగా రమాదేవి అదనపు బాధ్యతలు చేపట్టగా అనంతరం రెగ్యులర్ ఈవోగా నియమితులయ్యారు. తాజాగా డిప్యూటీ కలెక్టర్ హోదాలో దేవస్థానం ఈవోగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రమాదేవికి స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగోన్నతి లభించింది. దీంతో కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు చేపడుతూ తన మార్క్‌ను చాటుకున్న రమాదేవి పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, మంత్రులు, భక్తుల మన్ననలను పొందారు. దేవస్థాన భూముల విషయంలో రమాదేవి చేసిన పోరాటం శ్లాఘనీయమని పలువురు కొనియాడుతున్నారు. భద్రాద్రి రామయ్య దీవెనలతో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నారు. కాగా భద్రాచలం దేవస్థానం నూతన కార్యనిర్వహణాధికారిగా భద్రాచలం ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన కే.దామోదర్‌రావు నియమితులైనట్లు సమాచారం.

# వున్నం వారి వివాహ వేడుకకు హాజరైన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం ప్రత్యేక ప్రతినిధి, ప్రభాతవార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం రాత్రి వున్నం వారి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తన సతీమణి చిన్నమ్మ, కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. వివాహ బంధంలోకి అడుగుపెట్టిన ప్రియాంక అనుదీప్ దంపతులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో నడవాలని ఆకాంక్షి ంచారు. ఈ వేడుకకు నామ సోదరులు రామారావు, సీతయ్య, కృష్ణయ్య దంపతులతో పాటు కుటుంబ సభ్యులు కమ్మ శ్రీను, మారెడ్డి సీతారామయ్య, నాగేశ్వరరావు, నామ భవ్యతేజ, సాయిరాం తదితరులు హాజరయ్యారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**- ఈ నెల5న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నాను విజయవంతం చేయండి**

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 2 – ప్రభాతవార్త:**



ఉపాధ్యాయ, విద్యారంగ సమస్య లు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు జె.రాంబాబు, వి.సరియ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం లక్ష్మీదేవిపల్లి మండలంలో వివిధ పాఠశాలలలో క్యాంపెయిన్ చేస్తున్న సందర్భంగా ఉపాధ్యాయులతో వారు మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు కావస్తున్న సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణిని అవళంబిస్తున్నదని, ఈ నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 5న జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ల కార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తున్నామని ఉపాధ్యాయులంతా పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం డీఈవోల స్థానంలో జిల్లా కలెక్టర్లకు ఇన్చార్జివ్వడాన్ని పునరాలోచించుకోవాలని నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ డీఈఓ, నూతన మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని, ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జె .రాంబాబు, వి.సరియ, మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రామాచారి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.సత్యనారాయణ, కె.నర్సయ్య, మండల కమిటీ సభ్యులు పి.రాఘవులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 2 – ప్రభాతవార్త:**

చత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంఘం సభ్యులు రేఖ రాజశేఖర్ తెలిపారు. శనివారం కూలీలైన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్ కు చెందిన శంకర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో పట్టణంలోని రైతు బజార్ పోచమ్మ తల్లి టెంపుల్ నందు ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తామని తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చేవారు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ , ప్రస్తుతము వాడుతున్న మందులు, కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్ తప్పనిసరిగా తీసుకొని రావాలని సూచించారు. పట్టణ, వివిధ గ్రామ పరిసర ప్రాంతాల ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో చత్రపతి శివాజీ మహారాజు సేవా సంఘం కమిటీ సభ్యులు పెద్దిరెడ్డి గోపిరెడ్డి, గునిగంటి చందర్, నమ్మి జగదీష్, ఏమునూరు శివ, సుంకు కనకరాజు, తెలంగాణ సురేష్, అత్తులూరి అరుణ్, వనమాల సుదర్శన్, ఠాకూర్ నారాయణ సింగ్, ఈర్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**చుంచుపల్లి, ఆగస్టు 2 – ప్రభాతవార్త:**

మండలంలోని ములుగుగూడెం ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు శనివారం బ్యాగులు పంపిణీ చేశారు. ఈ బ్యాగులను కొత్తగూడెం బాబుక్యాంప్ కు చెందిన సందీప్ దార అనే యువకుడు డొనేట్ చేయడమైనది. వృత్తి రీత్యా హైద్రాబాద్ లో జాబ్ చేస్తూ నిరుపేద విద్యార్థులకు సహాయం చేయడంలో ముందు ఉంటాడు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖాధికారి బాలాజీ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు దాత సందీప్‌ను ఆదర్శంగా తీసుకొని సేవా చేయడానికి ముందుకు రావాలని, విద్యార్థులు దైవంతో సమానమని విద్యార్థులకు సహాయం చేయడం దేవుడి పూజ తో సమానమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాము, ఉపాధ్యాయులు వెంకటమ్మ, బాలు, గ్రామస్తులు నరేష్, లక్ష్మణ్, చంటి, వరప్రసాద్, దాత సందీప్ స్నేహితులు, సీఆర్‌పీ రవీందర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ చైర్మన్‌కు సన్మానం

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 2 – ప్రభాతవార్త:**

జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెంలో నూతనంగా గ్రంథాలయ చైర్మన్‌గా నియమితులైన వీరబాబును పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... కష్టపడి చదివి ఉన్నత స్థానాలు పొందాలని కష్టపడి చదివితే సాధించలేనిది అంటూ ఏమీ ఉండదని ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఉద్యోగులుగా ఇక్కడి నుంచి వెళ్లాలని వారికి ఎటువంటి అవసరాలు ఉన్న తక్షణమే చర్య తీసుకుని తగిన ఏర్పాట్లు చేసి తన వంతు



బాధ్యతను నిర్వహించి అన్ని సదుపాయాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అందుకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు జి.మణి మృదుల, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళపై ఫోక్సో కేసు నమోదు...

**సత్తుపల్లి ఆగస్టు 2 ప్రభాతవార్త :**

తను మెచ్చి, నచ్చిన వాడు వయసు కులం తో నిమిత్తం లేకుండా నాలుగు నెలల క్రితం ఓ మహిళ మైనర్ బాలుని కిడ్నాప్ చేసి పెళ్లి చేసుకున్న సంఘటన వెలుగు చూసింది. సత్తుపల్లి సీఐ తుమ్మలపల్లి శ్రీహరి బాలుని తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టి ఎట్టకేలకు ఆ మహిళలను, బాలుడ్ని, శనివారం తీసుకొచ్చి మహిళపై ఫోక్సో కేసు నమోదు చేసి కోర్టుకి రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ ఫోక్సో కేసులు సహజంగా యువకులపై నమోదవడం జరుగుతుంటుంది కానీ సత్తుపల్లిలో మహిళపై పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేయటం విచిత్రంగా ఉందని చర్చించుకుంటున్నారు. బాలుని తల్లిదండ్రులకి అప్పగించినట్లు సిఐ తెలిపారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు

**- అక్రమంగా నిల్వ ఉంచిన పది ట్రాక్టర్ల ఇసుక సీజ్**





**తిరుమలాయపాలెం, ఆగస్టు 02(ప్రభాతవార్త):**

మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన పది ట్రాక్టర్ల ఇసుకను టాస్క్ ఫోర్స్ ఎస్ఐ రఘు తన సిబ్బందితో దాడులు నిర్వహించి సీజ్ చేసిన సంఘటన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పిండిప్రోలు గ్రామంలో ఓ నివాస గృహాల సముదాయాల మధ్యలో ఖాళీ స్థలంలో సుమారు పది ఇసుక ట్రాక్టర్ల ఇసుక నిల్వ ఉన్నదని పక్కా సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ ఎస్సై రఘు తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి సీజ్ చేసిన ఇసుకను, స్థానిక పోలీసులకు రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. సీజ్ చేసిన ఇసుకను సేఫ్ కస్టడీ కింద అదే స్థలంలో ఉంచినట్లు వారు తెలిపారు. ఈ దాడులలో స్థానిక అదనపు ఎస్సై రామలింగారెడ్డి, డిప్యూటీ తాహసిల్దార్ సుధీర్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పనిలో ఓనమాలు నేర్పిన గురువు అచ్యుతరామయ్య: యాకయ్య

**- కాంట్రాక్టు కార్మికుల ఆధ్వర్యంలో సన్మానం**



**రుద్రంపూర్, ఆగస్టు 2 – ప్రభాతవార్త:**

ప్రణాళిక బద్ధంగా పనిచేయడం వల్ల పని ఏ విధంగా సులువు అవుతుంది. అనుకున్న సమయంలో పూర్తి చేయవచ్చు పనిలో ఓనమాలు నేర్పిన వ్యక్తి అచ్యుతరామయ్య అని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు గూడెల్లి యాకయ్య అన్నారు. ఇటీవల సింగరేణి కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్మెంట్లో డివై ఎస్ ఈ విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన అచ్యుతరామయ్యను శనివారం కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ సి.ఈ.ర్ క్లబ్ లోసింగరేణి సివిక్ డిపార్ట్మెంట్ (పారిశుద్ధ్య కార్మికులు), వాటర్ సప్లై, క్యాంటీన్, గెస్ట్ హౌస్, ఎస్ టి పి డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఘనంగా సన్మానించారు. ముందుగా ఆయనను సభ స్థలం వరకు పూల పై నడిపిస్తూ తీసుకువచ్చి, అచ్యుతరామయ్య దంపతులను మాలలు వేసి, శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను అర్థం చేసుకొని సమస్యల పరిష్కారానికి ఆయన వల్ల అయినంత సహకారాన్ని అందించారని. ప్రవేట్ సూపర్వైజర్లకు పరిశుద్ధ కార్మికులు పనులు చేస్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పనిని ఏ విధంగా ఒక ప్రణాళికతో ఎలా ముందుకు తీసుకువెళ్లాలి సూచించి పనిని సులభతరం చేయించి పనిలో మెలకువలు నేర్పారన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను సానుకూలంగా విని స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి అనేక సందర్భాల్లో కృషి చేశారని. కాంట్రాక్ట్ కార్మికుల పాలిట ఆయన దేవుడని పలువురు కొనియాడారు, ఆయన శేష జీవితంలో భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి బాలాజీ, డివై స్ సి రాజారామ్ , సూపర్వైజర్ మాటేడు శ్రీనివాస్ ,ప్రవేట్ సూపర్వైజర్లు షకీల్, అనిల్, సాజిద్, మహబూబ్ పాషా, ఆంజనేయులు, సంజయ్ మురళి ,లతా, అనసూయ రాజేశ్వరి, ఈశ్వరి, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## కర్షకుడికి ఒక రూల్ కంపెనీకి ఒక రూల్

**అశ్వాపురం( ప్రభాతవార్త):**



అశ్వాపురం మండలంలో సీతారామప్రాజెక్టు మట్టి పట్ట పగలు భారీ యంత్రాలతో లారీలతో అధికారుల అండదండలతో మాఫియా ను తలదన్నే రీతిలో తరలిస్తున్నారు. ఇష్టం వచ్చినట్టు మట్టి తోలకాలు, ఆ శాఖ అధికారులకు ఇంత తతంగం జరుగుతున్న అధికారులకు తెలియదా, తెలిసినా తెలియనట్లు నటిస్తున్నారా అనే సందేహమూ లేకపోలేదు. ఒక రైతు తన అవసరాలకు, పేదలు ఇందిరమ్మ ఇంటికి ఒకటి, రెండు ట్రాక్టర్లు మట్టి తోలుకుంటేనే, హైరానా పడి హడావుడిగా పరిగెత్తి అడ్డుకునే అధికారులు, అవసరమైతే కేసులు పెట్టే అధికారులు బిజీ కొత్తూరు లో ఉన్న సీతారామ పంప్ హౌస్ సమీపంలో ఉన్న గ్రావెల్ ను శనివారం ఉదయం నుండి పదుల సంఖ్యలో లారీల్లో గ్రావెల్ పోతుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు కార్మికులకు, కర్షకులకు తమ సొంతింటి అవసరం కోసం గ్రావెల్ తోలుకోవాలంటే సవాలక్ష అడ్డంకులు, రూల్స్ కానీ కంపెనీ వాళ్లు ఇష్టం వచ్చినట్లు మట్టి అక్రమంగా లారీలకు లారీలు తోలుకోవచ్చా, మాకు కూడా కనీస అవసరాల కోసం అనుమతినివ్వండి అని పేద ప్రజలు కోరుతున్నారు.

## యూరియా కోసం రైతుల నిరీక్ష

**- యూరియా ఇవ్వటం లేదని రైతుల ఆందోళన**

**- రైతులతో మాట్లాడిన పోలీసులు**

**- మిషన్ పనిచేయక పోవడమే కారణం**

**- సీఈవో సునిల్**



**కరకగూడెం, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం సబ్ సెంటర్ వద్ద యూరియా కట్టలు ఇవ్వకుండా సబ్ సెంటర్ను సంఘం నిర్వాహకుడు శనివారం మూసి వెళ్ళాడని అక్కడ ఉన్న రైతులు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు సబ్ సెంటర్ వద్దకు చేరుకొని వాగ్వాదానికి దిగిన రైతులతో హెడ్ కానిస్టేబుల్ శంకర్ మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని తెలపడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ విషయంపై ప్రాథమిక సహకార సంఘం సీఈవో సునిల్ను ప్రభాతవార్త వివరణ కోరగా.. సబ్ సెంటర్లో శనివారం ఉదయ నుంచి రైతులకు 95 బస్తాల యూరియా అందించడం జరిగిందని.. మధ్యాహ్నం సమయంలో మిషన్ సమస్య రావడంతో మరమ్మత్తుల కోసం తీసుక రమ్మని నిర్వాహకునికి తెలపడంతో సబ్ సెంటర్ మూసి రావడం జరిగిందన్నారు. రైతులు ఆందోళన చెందల్సిన అవసరం లేదని సబ్ సెంటర్లో 400పై చిలుకు యూరియా బస్తాలు నిల్వ ఉన్నాయని సోమవారం రోజున శనివారం మిగిలిన రైతులకు అందిస్తామన్నారు.

## నేరాలు-దారుణాలు

## గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యం

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణ శివారు ప్రాంతమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలోని పురుషోత్తపట్నం వద్ద గుర్తు తెలియని మగ శవం పడి ఉంది. కాగా గోదావరి నదిలో కొట్టుకొని వచ్చి ఒడ్డున పడి ఉండాలని ఎటపాక పోలీసులు అంచనా వేశారు. ఈ మేరకు ఎస్సై అప్పలరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడి వయస్సు సుమారు 48 నుంచి 55 సంవత్సరాలు వయసు కలిగి ఉంటుందని తెలిపారు. ఎవరికైనా మృతుడి వివరాలు తెలిసినట్లైతే వెంటనే ఎట్టపాక పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించాలని కోరారు. వివరాలకు ఎటపాక సీఐ 8247300037, ఎటపాక ఎస్సై 6304181609 నెంబర్ను సంప్రదించాలని సూచించారు.

## ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**



ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన వెలుగు చూసింది. ఈ మేరకు పట్టణ ఎస్సై సతీష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ... పట్టణంలోని అశోక్నగర్కొత్తకాలనీకు చెందిన శేషు కుమారి (35) అనే వివాహిత ఇటీవల ఆస్తి తగాదాలతో తన అమ్మ వెంకటరమణతో గొడవ పడిందని, వెంకటరమణకు ఇద్దరు ఆడపిల్లలు ఉండడంతో తన భర్త మరణించిన సమయంలో పెద్ద కూతురి భర్త తలకొరివి పెట్టడంతో ఒకటి, రెండు కుంటల భూమి ఎక్కువ ఇచ్చిందని మనస్థాపానికి గురై చిన్నకూతురైన కుమారి శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొందని వెల్లడించారు. ఈ మేరకు శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

## మీ కుమార్తెను నాకిచ్చి పెళ్ళి చేస్తారా..?

**- లేదంటే మిమ్మల్ని కత్తితో పొడుస్తా..**

**- మైనర్ బాలికను వేధించిన యువకుడిపై ఫొక్సో కేసు నమోదు**

**తల్లాడ, ఆగస్టు 02, ప్రభాతవార్త :**

మీ కుమార్తెను నాకిచ్చి పెళ్ళి చేస్తావా..? లేదంటే మిమ్మల్ని కత్తితో పొడుస్తానని బెదిరిస్తూ కత్తితో తాను కూడా చేయి కోసుకున్న సంఘటనపై తల్లాడ పోలీస్లు ఫోక్సో కేసు నమోదు చేశారు. ఓ మైనర్ బాలికను గత కొన్ని రోజులుగా వేధింపులకు గురిచేయడంతో పాటు మైనర్ బాలికల తల్లిదండ్రులు హోటల్ పెట్టుకుని జీవనం సాగిస్తుండగా ఆ హోటల్ వద్దకు ఆంధ్రా ప్రాంతానికి చెందిన మనోహర్ అనే యువకుడు కత్తి తీసుకుని వెళ్ళి మీ అమ్మాయిను నాకిచ్చి వివాహం చేయండి.. లేదంటే కత్తితో మిమ్మల్ని చంపుతానని బెదిరించి, ఆ కత్తితోనే చేయి కోసుకోవడంతో ఒక్కసారే హోటల్లో ఉన్న జనంతో పాటు కుటుంబ సభ్యులు ఆందోళన చెంది విషయాన్ని పోలీస్లకు సమాచారం ఇచ్చారు. బాలిక మైనర్ కావడంతో బాలిక తల్లి ఫిర్యాదు మేరకు తల్లాడ ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సాధారణంగా మైనర్ బాలికను వేధింపులకు గురిచేయడం సహజమైతే కత్తితో వెళ్ళి బెదిరించిన సంఘటన తల్లాడలో సంచలనం కలిగింది. ఆంధ్రా ప్రాంతానికి చెందిన మనోహర్ కుటుంబం గత ఇరవై సంవత్సరాల నుండి తల్లాడలో గన్నీ సంచుల వ్యాపారం చేస్తున్నారు. కత్తి తీసుకుని బెదిరించిన సంఘటన తల్లాడ పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

# వరదల సమయంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**-రక్షణ చర్యలపై ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది విస్తృతంగా అవగాహన కల్పించాలి**

**-భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**



భద్రాచలం, ప్రభాతవార్త : గోదావరి వరదల సమయంలో ముంపునకు గురి అయ్యే మండలాల్లోని ప్రజలు అకస్మాత్తుగా వరదలు పెరిగినప్పుడు పోలీసులు, అధికారుల దృష్టికి తీసుకుపోతే వెంటనే ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందంను రంగము లోకి దించి సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి అవకాశం కలుగుతుందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం సబ్ కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జాతీయ విపత్తుల స్పందన దళం సారధ్యంలో గోదావరి వరదల సమయంలో భద్రాచలం, దుమ్ముగూడెం, బూర్గంపాడు మండలాలలోని ముంపునకు గురి అయ్యే ప్రాంతములోని ప్రజలకు పోలీస్, రెవెన్యూ సిబ్బంది తీసుకోవలసిన జాగ్రత్తలపై, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు తో కలిసి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరదలకు ముంపునకు గురి అయ్యే మండలాలు మరియు గ్రామాలలో వరదలు ఎక్కువైనప్పుడు ప్రజలు పై అధికారుల దృష్టికి తీసుకొని రావాల న్నారు. అనుకోకుండా గోదావరి వరదకు కొట్టుకు పోయేటప్పుడు లైఫ్ జాకెట్లు సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలి రావచ్చని ఆయన అన్నారు. అలాగే గ్రామాలలో వాగులు, వంకలు పొంగు తూ ఉంటాయని, వాగు దాటేటప్పుడు ముంపు ప్రాంతాల ప్రజలు ఎవరైనా తప్పనిసరిగా లైఫ్ జాకెట్లు ధరించి వాగులు దాటాలని అన్నారు. గోదావరి వరదల సమయంలో తీసుకోవలసిన రక్షణ చర్యలపై ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం డెమో ద్వారా తప్పనిసరిగా గ్రామాలలోని ప్రజలకు సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన అన్నారు. గ్రామాలలోని మనసులు కానీ, పశువులు కానీ నీటిలో కొట్టుకుపోతూ ఉంటే ప్రాణ నష్టం జరగకుండా చూడవలసిన బాధ్యత రెవెన్యూ, పోలీస్ ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం పైన ఉందని, గ్రామంలోని ప్రజలకు తప్పనిసరిగా వరదల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేస్తూ ఉండాలని ఆయన అన్నారు. ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురైన ప్రజలకు సిపిఆర్ ద్వారా ప్రాణ నష్టం జరగకుండా చూడవచ్చని సిపిఆర్ కి సంబంధించిన అవగాహన కూడా ప్రజలకు తెలియజేయాలని ఆయన అన్నారు. అనంతరం వరదలలో కొట్టుకుపోయిన మనుషులను ఏ విధంగా కాపాడాలో డెమో ద్వారా ప్రాక్టికల్ గా ఎన్టీఆర్ బృందం సమావేశానికి వచ్చిన అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డిటి ధనియాల వెంకటేశ్వరరావు, ఎన్ డి ఆర్ ఎఫ్ టెన్త్ బెటాలియన్ డిఎఫ్ఓలు ఇమజ్, కోటేశ్వరరావు, మంగరాజు, నరేందర్, రెవెన్యూ, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## పెన్షనర్లకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ నెరవేర్చాలి

**-ఈ నెల చలో హైద్రాబాద్ విజయవంతం చేయండి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ పెన్షనర్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ ములకలపల్లి రవి డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలంలో వర్కషాపు గ్రామంలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ కొప్పుల తిరుపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... ఈ నెల 10వ తేదీన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణ భద్రాచలం రానున్న సందర్భంలో భద్రాచలంలో జరిగే మహాసభకు పెన్షనర్‌లు భారీ ఎత్తున తరలి రావాలని, పెన్షన్‌లు పెంపుదల చేస్తామంటూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మహాసభ జరుగుతుందని ఈ సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చలిగంజి గురునాథం, ఇసంపల్లి కృష్ణ , కొప్పుల మల్లూరు, వల్లిపోగు వెంకటేశ్వర్లు, వెంకట్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## అంతర్ పంటల పైన రైతులకు అవగాహన




దుమ్ముగూడెం, ప్రభాతవార్త : ఐటీసీ -ఎంఎస్‌కే బంగారు భవిష్యత్తు వారి ఆర్థిక సహకారంతో మైరాడ స్వచ్ఛంద సంస్థ దుమ్ము గూడెం మండల ంలో గోవింద పురం గ్రామంలో సుస్థిర వ్యవసాయం పై, అంతర్ పంటల పైన రైతులకు అవగాహన కలిపిస్తూ అతి తక్కువ ఖర్చు ఎక్కువ దిగుబడి వచ్చేలా పంటలు పండించాలని రైతులకు ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేయాలని ఒకే పంట కాకుండా పంటలను మార్పులు తీసుకురావాలని అలా చేయడంలో రైతు అభివృద్ధి చెందుతాడని మైరాడ ఆగ్రోనామిస్ట్ షణ్ముఖ సాయి రైతులకు వివరించారు. జామాయిల్ వేసుకోవడం వలన మధ్యలో అంతర్ పంటలు వేసుకొని రైతు అభివృద్ధి చెందాలని మైరాడ కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎం. రాజు అంతర పంటల పైన అవగాహన కల్పించడం జరిగింది మైరాడ సంస్థ వారు రైతులకు పొడి దుక్కిలో సీడ్ డీలరు ఉపయోగించుకొని ఒక ఎకరానికి 8 కేజీలు విత్తనాలు పట్టడం జరుగుతుంది అలాగే దమ్ములో డ్రమ్స్ ఉపయోగించి ఎకరానికి 8 కేజీల విత్తనాలు పడతాయి రైతులకు ఒక ఎకరానికి వచ్చి 8 వేల నుండి 12,000 వేల ఖర్చు తగ్గుతుంది రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏబిసి లీడర్ తెల్లం హరికృష్ణ, తెల్లం భీమరాజు, రైతులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని పిహెచ్‌సి పర్ణశాల సబ్ సెంటర్ పరిధిలో గల పులిగుండాల గ్రామంలో శనివారం డాక్టర్ రేణుక రెడ్డి హెల్త్ క్యాంప్ నిర్వహించారు. గ్రామంలో ముగ్గురు గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్ష చేయడం, బాలింతలు ఇద్దరికి పరీక్షించారు. ఇద్దరూ జ్వరం ఉన్నవారికి రక్తపోతలు సేకరించారు.అనంతరం గ్రామస్తులకు వర్షాకాలం సీజన్లో వచ్చే వ్యాధుల గురించి ముఖ్యంగా మలేరియా డెంగ్యూ వ్యాధులు గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మరియు వాంతులు, విరోచనాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం మరియు వేడి చేసి చల్లార్చినీటిని మాత్రమే త్రాగాలని ఇంటి చుట్టూ ప్రక్కల పరిసరాల పరిశుభ్రంగా ఉంచాలని చెప్పడం మీరు వాడుకునే కుండీలను శుభ్రంగా చేసుకోవాలని దోమ పిల్లలు పెరగకుండా చూసుకోవాలనే రెండు రోజులకోసారి శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు, జ్వరం ఉన్నవారికి జలుబు దగ్గు ఉన్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వీ అమ్మాజ్జి, హెచ్‌ఏ నాగేశ్వరావు, ఏఎన్ఎం సావిత్రి, సబ్ సెంటర్ ఆశాలు అందరు పాల్గొన్నారు.



## ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలంలోని స్థానిక క్రాంతి విద్యాలయంలో ఆగస్టు 3న స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థులు సొంతంగా ఫ్రెండ్షిప్ బ్యాండ్లు తయారు చేసుకుని వచ్చి విద్యార్థులు ఒకరికి ఒకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సోమరౌతు శ్రీనివాసరావు విద్యార్థులకు ఉపాధ్యాయులకు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సమత శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మంచి స్నేహితుల అనుబంధం మనిషి వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో స్నేహబంధాలను మరింత పటిష్టం చేయడం, ఒకరినొకరు గౌరవించడం, మైత్రి భావన పెంపొందించడం లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ. హేమ శిల్ప మరియు అధ్యాపక అధ్యాపకేతర బృందంతో పాటు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం

**-మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్**




దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలం భీమవరం గ్రామంలో సోయం జోగారావు అధ్యక్షతన జరిగిన సోయం వీరస్వామి మూడో వర్ధంతి సభలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ డిసిసిబి చైర్మన్ ఎలమంచి రవికుమార్ మాట్లాడుతూ.. సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శిగా, మండల కమిటీ సభ్యుడిగా, ఉమ్మడి మారాయిగూడెం పంచాయతీ ఉపసర్పంచ్ గా పనిచేసిన వీరస్వామి నిత్యం ప్రజల్లో ఉండే వారిని అన్నారు. పోడు భూముల పోరాటాల్లో కూడా ముందు ఉండేవారని, అట్లాగే పోలవరం కేసులో 16 రోజులు జైలు శిక్ష అనుభవించడం ఆయన పోరాట పటిమకు నిదర్శనం అని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతం అని అన్నారు. ఎన్ని ఆటుపోట్లు కి గురైన ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సిపిఎం ముందుకు సాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య, సొసైటీ డైరెక్టర్ బొల్లి సూర్యచంద్రరావు జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ, మండల కమిటీ సభ్యులు సోయం నాగమణి, కూరం వీరభద్ర , అర్జున్, రంగయ్య, సాయి కిరణ్, సున్నం వెంకట్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రయాణికులకు శుభవార్త ...!

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : ప్రయాణికుల సౌకర్యార్థం భద్రాచలం నుండి మంచిర్యాలకు ప్రతిరోజు రాత్రి 7 గంటలకు ఏసీ ఇంద్రా బస్సు నడపబడుచున్నదని భద్రాచలం డిపో మేనేజర్ తిరుపతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే మంచిర్యాల నుండి భద్రాచలంకు సాయంత్రం 6 గంటలకు ప్రతిరోజు బయలుదేరునని, ఈ బస్సు భద్రాచలం నుండి ఏడు గంటలకు బయలుదేరి పాల్వంచ నుండ 7: 30 నిమిషాలకు కొత్తగూడెం నుండి 8 గంటలకు, వయా ఇల్లందు, హనుమకొండ, కరీంనగర్, గోదావరిఖని, మంచిర్యాల వెళ్ళునని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గని ప్రమాదంలో కార్మికుడి మృతికి ఏఐటీయూసీ సంతాపం



**రుద్రంపూర్, ఆగస్టు 2 – ప్రభాతవార్త:**

మందమర్రి కేకే 5 గని ప్రమాదంలో శ్రావణ్ కుమార్ మృతి చెందడం బాధాకరమని ఏఐటీయూసీ కార్యదర్శి హుమాయూన్ అన్నారు. శనివారం సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని పీవీకే 5 ఇంక్లైన్ గనిలో హుమాయున్ ఆధ్వర్యంలో సంతాప సభను ఏర్పాటు చేశారు. ముందుగా శ్రావణ్ మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సంతాప సభలో ఆయన మాట్లాడుతూ... శుక్రవారం రెండో షిఫ్టో జరిగిన ప్రమాదంలో రాసపల్లి శ్రావణకుమార్ (32) అనే సింగరేణి యువ కార్మికుడు మృతి చెందడం చాలా విషాదకరం అని అన్నారు. అదేవిధంగా రామకృష్ణాపూర్ కి చెందిన శ్రావణ్ జనరల్ అసిస్టెంట్, యాక్టింగ్ ఎస్‌డీఎల్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో సాయంత్రం 6 గంటల సమయంలో ఎస్‌డీఎల్ యంత్రం మొరాయించింది. దాన్ని పరిశీలిస్తుండగా 20 డిప్ 32 అప్ లెవల్ వద్ద ఆకస్మికంగా సైడ్ వాల్ కూలడంతో బొగ్గు పొరలకు, ఎస్‌డీఎల్ యంత్రానికి మధ్యలో శ్రావణ్ కుమార్ ఇరుక్కుపోయాడు. ఇది గమనించిన తోటి కార్మికుల హుటాహుటిన రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరిస్తుండగా మార్గమధ్యలోనే శ్రావణ్ ప్రాణాలు కోల్పోవడం జరిగింది అని తెలిపారు.

**- పీవీకే 5 మైన్ నుండి ప్రతి కార్మికుడు వారి జీతం నుండి ఒక రూ.100 ఆర్థిక సాయం...**

శ్రావణ్ యువ కార్మికుడు కావడం తో వారి కుటుంబానికి మానిటరీ బెనిఫిట్స్ సరిగా అందవు కాబట్టి తమ వంతు అందరు కలిసి బాధ్యతగా తమవంతుగా వారి కుటుంబానికి ఒక లక్ష రూపాయలు అందించిన వాళ్లమవుతామని తెలుపగా సానుకూలంగా స్పందించిన గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్, గని కార్మికులు తోటి కార్మికుడికి సాయం చేయడానికి ముందుకు వచ్చారు తెలిపారు. ఈ కార్యక్రమం లో గని సంక్షేమ అధికారి షకీల్, రక్షణ అధికారి కిషోర్, ఎఐటియుసి యూనియన్ నాయకులు పిట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్. నాగేశ్వరరావు, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి సాయిపవన్, భుక్య రమేష్, కర్రు రమేష్, బండి వెంకటరమణ, శ్రీనివాస్, శ్రీధర్, కుమార కృష్ణ, డివి రమణ, ఐఎన్టీటియూసీ పీట్ కార్యదర్శి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాగుల పంపిణీ...

**చుంచుపల్లి, ఆగస్టు 2 – ప్రభాతవార్త:**

మండలంలోని ములుగుగూడెం ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు శనివారం బ్యాగులు పంపిణీ చేశారు. ఈ బ్యాగులను కొత్తగూడెం బాబుక్యాంప్ కు చెందిన సందీప్ దార అనే యువకుడు డొనేట్ చేయడమైనది. వృత్తి రీత్యా హైద్రాబాద్ లో జాబ్ చేస్తూ నిరుపేద విద్యార్థులకు సహాయం చేయడంలో ముందు ఉంటాడు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖాధికారి బాలాజీ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు దాత సందీప్‌ను ఆదర్శంగా తీసుకొని సేవా చేయడానికి ముందుకు రావాలని, విద్యార్థులు దైవంతో సమానమని విద్యార్థులకు సహాయం చేయడం దేవుడి పూజ తో సమానమని



కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాము, ఉపాధ్యాయులు వెంకటమ్మ, బాలు, గ్రామస్తులు నరేష్, లక్ష్మణ్, చంటి, వరప్రసాద్, దాత సందీప్ స్నేహితులు, సీఆర్‌పీ రవీందర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మహిళా సాధికారతకు గౌరవ ప్రధమైన ప్రాధాన్యం ఇవ్వాలి

**- సింగరేణి కోల్‌మైన్స్ కార్మికసంఘం కార్యదర్శి మాధవ్‌నాయక్**



**కొత్తగూడెం, ఆగస్టు 2 – ప్రభాతవార్త:**

సింగరేణిలో మహిళా సాధికారతకు గౌరవప్రధమైన ప్రాధాన్యం ఇవ్వాలని, వమిళా ఉద్యోగుల భద్రతకు తగిన చర్యలు తక్షణమే తీసుకోవాలని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్( ఏబీకేఎంఎస్) కార్యదర్శి, వేజ్‌బోర్డు మెంబర్ పి. మాధవ్‌నాయక్ అన్నారు. ఏరియా వర్క్‌షాప్‌లో పిట్ సెక్రటరీ రాజేష్ అద్యక్షతన జరిగిన పిట్ మీటింగ్‌లో చిఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పవన్‌కుమార్, యూనియన్ నాయకులు రాంసింగ్, కష్టారెడ్డిలతో కలిసి ఆయన కార్మికులతో మాట్లాడారు. ఇంగరేణిలో మహిళా సాధికారతకు వాస్తవికంగా ప్రోత్సహించాలంటే మహిళా ఉద్యోగుల భద్రత, సౌకర్యాలు, గౌరవంతో కూడిన పని వాతావరణం తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ఈ నేపద్యంలో యాజమాన్యం తక్షణమే దష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని



అన్నారు. గనుల్లో, ఇతర శాఖల్లో పనిచేస్తున్న మహిళల కోసం ప్రత్యేకంగా దుస్తులు మార్చుకునే గదులు ఏర్పాటు, పరిశుభ్రమైన, సురక్షితమైన మహిళా వాష్‌రూమ్‌లు ఏర్పాటు చేయాలని, తాగునీటి సదుపాయం సులభంగా పొందగలిగేలా ఏర్పాట్లు చేఉయాలిన అన్నారు. మహిళా ఉద్యోగుల పిల్లల సంరక్షణ కోసం పని పద్రేశాల దగ్గర లేదా దగ్గరలో డే కేక్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ చట్టమైన మెటర్నిటీ బెనిఫిట్ యాక్టు 2017 ప్రకారం 50 మంది కంటే ఎక్కువ ఉద్యోగులు ఉన్న ప్రతీ సంస్థలో క్రచ్ ఏర్పాటు చేయడం తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో మొగిలిపాక రవి, సంగం చందర్, రాజమౌళి, ఇస్సాక్, శ్యాంలాల్, ఇనుపనూరి నాగేశ్వరరావు, బీమా పాల్గొన్నారు.

# చీపురుగూడెం ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం, వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 2 – ప్రభాతవార్త:**

ఆకలితో అలమటిస్తున్న గిరిజన విద్యార్థులు ద్యార్థులపై అలసటత్వం వహిస్తున్న ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని, చీపురుగూడెం ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం, వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏ టి డబ్ల్యూఓ సమాచార అధికారిని కలిసి శనివారం మెమోరాండం అందించారు. అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్‌మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో చీపురుగూడెం ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన విద్యార్థులకు పెద్దపీట వేసి ఉన్నత విద్యను అందించే క్రమంలో విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఏజెన్సీలో ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చే ప్రయత్నం కొనసాగుతుందని, చీపురుగూడెం ఆశ్రమ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు గిరిజన, పేద



విద్యార్థులని అలాంటి విద్యార్థులను మోసం చేస్తూ హెచ్‌ఎం, వార్డెన్ సొమ్ము చేసుకోవడం బాధాకరమని, ఆశ్రమ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు చదువుకునే దానికోసం ఆశ్రమ పాఠశాలకు వస్తే వాళ్లని అడ్డాగా చేసుకొని సొమ్ము చేసుకుంటున్నారని, ఉన్నత అధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్, జిల్లా సమితి సభ్యులు రాజ్ కమల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ఏరియా జీఎంను కలిసిన బీసీ, ఓబీసీ ఉద్యోగులు

**రుద్రంపూర్, ఆగస్టు 2 – ప్రభాతవార్త:**



తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను సంస్థ వ్యాప్తంగా సింగరేణి యాజమాన్యం నిర్వహించాలని కోరుతూ సింగరేణి బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ ఎల్ఫేర్ అసోసియేషన్ బ్రాంచి కార్యదర్శి సకినాల సమ్మయ్య ఆధ్వర్యంలో ఏరియా జీఎం శాలెంరాజును కలిసి వినతి పత్రాన్ని అందించారు. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 1934 ఆగష్టు 6న మారుమూల గ్రామాన హనుమకొండ జిల్లా, అక్కంపేటలో జన్మించారు. తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ గారు తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారన్నారు. ఆర్థికశాస్త్రంలో పీహెచ్‌డి పట్టా పొంది, ప్రిన్సిపాల్‌గా, పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందిన ఆ మహనీయుని జయంతి వేడుకలను సింగరేణి యాజమాన్యం ఘనంగా నిర్వహించాలి, అని వాటికి అన్ని ఏరియాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి అని బీసీ మరియు ఓబీసీ అగ్ర నాయకత్వం ఆదేశాలు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి సకినాల సమ్మయ్య, సందబోయిన శ్రీనివాస్, ఎస్. నాగేశ్వరరావు, రాజలపూడి సాంబమూర్తి, గోపు కుమార్, గట్టయ్య, మెంగెన్ రవి, కమల్, కుసానా నరేందర్, వేముల నరేష్, నాగరాజు, రాజేష్, ఓంకార్, చంద్ర, నరసింహ, కృష్ణ, జనార్ధన్, ఈ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు యూనిఫాం పంపిణీ

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 2 – ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం కార్పొరేటర్ పరిధిలో సివిల్ డిపార్ట్మెంట్ హౌస్ కీపింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు యూనిఫామ్ దుస్తులను కాంట్రాక్టర్ మరియు సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు పంపిణీ చేశారు. శనివారం నాడు పాత ప్రాజెక్టు ప్లానింగ్ ఆఫీస్ వద్ద సివిల్ డిపార్ట్మెంట్ పరిధిలో హౌస్ కీపింగ్ పనులు చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సివిల్ కాంట్రాక్టర్ మారుతి శ్రీనివాస్, ఏఐటీయూసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, నాయకులు ప్రవీణ్ చేతుల మీదుగా కాంట్రాక్ట్ కార్మికులకు యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు యూనిఫామ్ దుస్తులను ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. పర్మినెంట్ కార్మికులతో పాటుగా సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు, పర్మినెంట్ కార్మికులకు వ్యత్యాసం లేకుండా యూనిఫామ్స్ ఇచ్చినప్పటికీ సౌకర్యాలను కూడా అదే విధంగా కల్పించాలని కోరారు. యూనిఫామ్ అనేది ఇది నిర్వహణకు మంచి గుర్తింపును తీసుకువస్తుందని ప్రతి కాంట్రాక్టు కార్మికుడు యూనిఫామ్‌ను గౌరవ ప్రధంగా భావించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ కే. సుజాత, అశోక్. నరసింహ, వినోద, అనసూర్య, శాంత, ఆంజనేయులు, ఆర్ పద్మ, లక్ష్మీ, కిరణ్, శంకర్, శేఖర్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు బాంధవుడు, ప్రజల మనిషి మేదరమెట్ల

## - రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల, సుజాతనగర్ మండల కాంగ్రెస్ నాయకులు సంతాపం

పాల్వంచ టౌన్, ఆగస్టు 2 – ప్రభాతవార్త:

రైతు బాంధవులు, ప్రజల మనిషి మేదరమెట్ల అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కేటీపీఎస్ రిటైర్డ్ ఏడీఈ మేదరమెట్ల వెంకటేశ్వరరావు అనారోగ్యంతో మరణించారు. శనివారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధి సీతారాంపట్నం లోని ఆయన స్వగృహంలో ఫ్లెక్సీ కి కొత్వాల తో పాటు సుజాత నగర్ మండల కాంగ్రెస్ నాయకులు పలువురు నివాళిలర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... పాల్వంచ మండలంలోని ప్రజలకు, రైతులకు నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తి మేదరమెట్ల అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేదరమెట్ల కుమారుడు మేదరమెట్ల రాకేష్, సోదరుడు మేదరమెట్ల కృష్ణ, కుటుంబ సభ్యులు, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, సుజాత నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నాయకులు సామినేని రామారావు, చిమటా నాగేశ్వరరావు, నామా నవీన్, నామా పండు తదితరులు పాల్గొన్నారు.



## - పలు కుటుంబాలను పరామర్శించిన కొత్వాల

పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలని ఎర్రగుంట నివాసి చిన్నాల రామచంద్రయ్య మరణించారు. శనివారం ఆయన మృతదేహానికి కొత్వాల పూలమాల వేసి నివాళిలర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొత్వాల వెంట నరిగే రమేష్, ఎర్రగుంట సాంబశివరావు, కొండం వెంకన్న చారుగుండ్ల వెంకటేశ్వర్లు, వల్లపు యాకయ్య, మండల సత్యనారాయణ, యల్లాపుల కోటేశ్వరరావు, మేకా ప్రసాద్, నాళం మల్లేశ్వరరావు, అహ్మద్ జాని, బొందిలి వెంకటనారాయణ తదితరులు ఉన్నారు. పాల్వంచ మండల పరిధిలోని జగన్నాధపురం నివాసి కాటిరేగుల కోటమ్మ మరణించారు. శనివారం ఆమె మృతదేహానికి కొత్వాల నివాళిలర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతి, సంతాపం తెలిపారు. కొత్వాలతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఆర్‌టీఏ మెంబర్ బాదర్ల జ్యోషి కుమార్, బానోత్ బాలాజీ, కామాచారి తదితరులు పాల్గొన్నారు.




# స్కాలర్‌షిప్, స్కూల్స్ మరమ్మత్తులు సమస్యపై కలెక్టర్‌కు వినతి

పాల్వంచ టౌన్, ఆగస్టు 2 – ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను పాల్వంచలోని కలెక్టరేట్ వద్ద బిఆర్ఎస్వీ విద్యార్థి విభాగం పాల్వంచ పట్టణ అధ్యక్షులు జూపెల్లి దుర్గాప్రసాద్ కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం విద్యార్థులకు సంబంధించిన పలు సమస్యలను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు ఉన్నాయని స్కూల్స్ శిథిలావస్థలో ఉన్నందున మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఉన్నదని, కాంపౌండ్ వాల్ నిర్మించాలని, కొన్ని పాఠశాలల్లో సరైన సదుపాయాలు లేక విద్యార్థులు అవస్థ పడుతున్నారని, స్కూల్లను సందర్శించి తనిఖీ చేయాలని కలెక్టర్‌ను కోరారు. అదేవిధంగా స్కాలర్‌షిప్ రాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని స్కాలర్‌షిప్ తక్షణమే విడుదల చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సమస్యలను వివరించారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో మెహతాబ్, నరేంద్ర కుమార్, సోను, శ్రీకాంత్, పండు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారే

## - ఆనందంలో ఎమ్మెల్యేతో మహిళా మణులు సెల్ఫీల సందడి...

చంద్రుగొండ ప్రభాతవార్త :





కాంగ్రెస్ పాలన అంటేనే ప్రజా పాలన... అనే నమ్మకం ప్రజలకు కలిగేలా అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ .... అన్న మాట నిలబెట్టుకునేలా 6 గ్యారంటీలలో ఆహార భద్రత కార్డులు అందజేసి ...... కాంగ్రెస్ అంటేనే ప్రజా పాలన అని నిరూపించిన ఎమ్మెల్యే జారేతో మహిళా మణులు ఆనందంలో సెల్ఫీలతో సందడి చేసినారు ఈ పాలన అందించాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చింది..., అంటూ ప్రజా పాలనే ధ్యేయంగా ఎన్ని అడ్డంకులు ఎదురైనా సరే.... ఇచ్చిన హామీలు తప్పకుండా 6 గ్యారంటీలు అమలు చేసే దానిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్త రేషన్ కార్డులు ప్రవేశ పెట్టడంతో శనివారం అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చంద్రుగొండ మండల రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన కొత్త రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేసినారు ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎమ్మెల్యే జారేకు అధికారులు, నాయకులు, శాలువాలతో ఘనంగా సన్మానించినారు అనంతరం ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 10 సంవత్సరాలు గా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారంటీలలో ఏ ఒక్కటి కూడా వదల కుండా అమలు చేసుకుంటూ వస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు ఎప్పుడు ఎప్పుడా అని కొత్త రేషన్ కార్డులు కోసం ఎదురుచూస్తున్న ఆ. రోజు రానే వచ్చేసింది. అంటూ ఈ మండలానికి 153 కొత్త రేషన్ కార్డులు ను రావికంపాడు రైతు వేదికలో అదే విధంగా గానుగపాడు రైతు వేదికలో ఇచ్చామన్నారు మండలంలో గతంలో మొత్తం 8898. రేషన్ కార్డులు ఉండగా మరో 153 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు వీటన్నిటికీ సన్న బియ్యం అందిస్తున్నామన్నారు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తుంది అన్నారు మహిళలకు ఉచిత బస్ ప్రయాణం గృహ జ్యోతి తో ప్రతి ఇంటికి 200 యూనిట్లకు ఉచిత విద్యుత్తు, ఆరోగ్యశ్రీ లో గతంలో 153 జబ్బులకు గాను ఐదు లక్షలు ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 1602 జబ్బులు గాను 10 లక్షల కి పెంచింది అన్నారు రైతు రుణమాఫీ ఇందిరమ్మ ఇండ్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రజా పాలనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలోని తాసిల్దార్ సంధ్యారాణి ఎంపీడీవో అశోక్ మరియు అధికార పార్టీ నాయకులు బొజ్జ నాయక్ అంకిరెడ్డి కృష్ణారెడ్డి నల్లమోతు రమణా సారేపల్లి శేఖర్ ఉప్పతల ఏడుకొండలు నరసింహారావు గాదె శివప్రసాద్ సురేష్. తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

## - ఈ నెల5న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నాను విజయవంతం చేయండి

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 2 – ప్రభాతవార్త:

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్య లు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు జె.రాంబాబు, వి.సరియ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం లక్ష్మీదేవిపల్లి మండలంలో వివిధ పాఠశాలలలో క్యాంపెయిన్ చేస్తున్న సందర్భంగా ఉపాధ్యాయులతో వారు మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు కావస్తున్న సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తున్నదని, ఈ నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 5న జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ల కార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తున్నామని ఉపాధ్యాయులంతా పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం డీఈవోల స్థానంలో జిల్లా కలెక్టర్లకు ఇన్చార్జివ్వడాన్ని పునరాలోచించుకోవాలని నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ డీఈఓ, నూతన మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జె .రాంబాబు, వి.సరియ, మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రామాచారి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.సత్యనారాయణ, కె.నర్సయ్య, మండల కమిటీ సభ్యులు పి.రాఘవులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# లిక్కర్ షాపులు ఏర్పాటు కోసం గ్రామసభ ఆమోదం

## - వేరువేరుగా షాపులు పెట్టేందుకు గ్రామసభ ఆమోదం

చంద్రుగొండ ప్రభాతవార్త :





చంద్రుగొండ మండల కేంద్రంలో రెండు లిక్కర్ షాపులు ఏర్పాటు కోసం ఏర్పాటు చేసిన గ్రామ ఆమోదం తెలిపింది. శనివారం చంద్రుగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో బయ్యారపు అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో లిక్కర్ షాపులు ఏర్పాటు చేయాలని 90 శాతం మంది, లిక్కర్ షాపులు వద్దని 10 శాతం మంది స్పష్టం చేశారు. దీంతో మెజార్టీ మెంబర్ల షాపులు కావాలని ఆమోదం తెలపడంతో లిక్కర్ షాపులు ఏర్పాటుకు గ్రామసభ ఆమోదం పొందింది. ఇదిలా ఉండగా రెండు షాపుల్లో ఒకటి చంద్రుగొండ మండల కేంద్రంలో, రెండవది అయన్నపాలెంలో ఏర్పాటు చేయాలని. అలాగే షాపులు ఊరికి 500 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలని. మద్యం షాపుల్లోనే బ్రాండెడ్ మందు అమ్మేలా చర్యలు తీసుకోవాలని. గ్రామస్తులు ఆప్కారి ఎస్సై ను కోరడంతో ఏర్పాటు చేస్తానని హామీ ఆయ నిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, కొనగండ్ల వెంకటరెడ్డి, దారా వెంకటేశ్వరరావు, నరుకుల్ల సత్యనారాయణ, చీదెళ్ళ పవన్ కుమార్, కేశబోయిన నరసింహారావు, బోగి కృష్ణయ్య, మరకాల రవీందర్, నరుకుల్ల వాసు, సూర వెంకటేశ్వర్లు, అప్పాజీ, అన్వర్, పుల్లయ్య, మాజీ సర్పంచు రుక్మిణి, నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు బిజెపి కుట్ర

## - వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభలో పొన్నం వెంకటేశ్వరరావు



**బోనకల్, ప్రభాతవార్త :**

కూలీలకు సమగ్ర వేతన చట్టాన్ని అమలులోకి తీసుకురావాలని, ఉపాధి హామీని రక్షించుకునేందుకు వర్గ పోరాటాలను బలోపేతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. వ్యవసాయ కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 4 వ మండల మహాసభ శనివారం జరిగింది. ఈ మహాసభకు కారంగుల చంద్రయ్య, దూబ భద్రాచలం అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ముందుగా మహాసభల ప్రారంభ సూచికంగా వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు సుకందం వెంకటనారాయణ ఆ సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందని విమర్శించారు. ఆ కుట్రలను తిప్పి కొట్టేందుకు వ్యవసాయ కార్మికులందరూ ఐక్యంగా పోరాటాలు చేయవలసిన అవసరం ఏర్పడింది అన్నారు. భూమిలేని నిరుపేదలందరకు సంవత్సరానికి రూ. 12,000, ప్రతి మహిళకు నెలకు రూ. 2500 రూపాయలు ఇస్తామని మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. గ్రామీణ పేదలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేతులో దోపిడీకి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, కూలీలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టాన్ని అమలులోకి తీసుకురావాలని మేరుకు సత్యనారాయణ డిమాండ్ చేశారు. దేశంలో పేదల సంఖ్య తగ్గిపోతుందని కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేయటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ కూలీలకు రోజువారి కూలీ రూ. 400 అమలు చేసే విధంగా చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టంలో ప్రతి సంవత్సరం నిధులు తగ్గిస్తూ పథకాన్ని లేకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. పేదల పొట్ట కొట్టి పెట్టుబడిదారుల జేబులు నింపటమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం అన్నారు. హక్కుల సాధన కోసం వ్యవసాయ కూలీలు రాజకీయాలకు అతీతంగా ఏకం కావాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీనివాసరావు, వత్సవాయి జానకి రాములు, గొర్రెల మేక పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షుడు చింతలచెరువు కోటేశ్వరరావు, తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ నాయకులు కిలారి సురేష్ వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, దోబ భద్రాచలం, రాష్ట్ర నాయకురాలు బంధం వెంకటరాజ్యం తదితరులు మాట్లాడారు. ఈ మహాసభకు వివిధ గ్రామాల నుంచి వ్యవసాయ కూలీలు హాజరయ్యారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### మండల అధ్యక్ష, కార్యదర్శులుగా బంధం శ్రీనివాసరావు, తెల్లాకుల శ్రీనివాసరావు

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా ముష్టికుంట్ల గ్రామానికి చెందిన బంధం శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడిగా బోనకల్ గ్రామానికి చెందిన తెల్లాకుల శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పెద్ద బీరవల్లి గ్రామానికి చెందిన కర్లకుంట మత్తయ్య, సహాయ కార్యదర్శిగా మోటమర్రి గ్రామానికి చెందిన పిక్కెల సీతారాములుతో పాటు మరో 16 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




# మురళి మృతదేహానికి నివాళులర్పించిన.. రవిబాబు

**బోనకల్, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని కలకోట గ్రామానికి చెందిన కెమికల్ ఇంజనీరు యంగల మురళి అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. శనివారం మృతదేహాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, ఎం ఏ రహీం, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడికి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుడు సిపిఐ సీనియర్ నాయకులు యంగల యేలేషు తృతీయ కుమారుడు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు. మృతుడు 2002 సంవత్సరంలో ప్రకాశం జిల్లా మార్కపురం ప్రముఖ యంత్ర విద్య కళాశాలలో కెమికల్ ఇంజనీరు పూర్తి చేశాడు. అనంతరం గుజరాత్లోని ఓనిసిలో రిగ్ మేనేజర్ గా విధులు నిర్వర్తించారు. తెలంగాణలోని ప్రముఖ కంపెనీలలో సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా సేవలు అందించారు. స్నేహశీలి, మృదుస్వభావిగా పలువురి మన్ననలు పొందాడు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించి, ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించాడు. దిగువ మధ్య తరగతి సామాన్య రైతు కుటుంబంలో కష్టనష్టాలను ఎదుర్కొని విద్యను పూర్తి ఉన్నతమైన ఉద్యోగాన్ని సాధించాడు. లివర్ సంబంధిత వ్యాధి బారిన పడి చికిత్స పొందుతూ మురళి మృతి చెందాడు. మురళి మృతితో స్నేహితులు, బంధువులు, గ్రామస్థులు కన్నీరుమున్నీరయ్యారు. గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి. నివాళులర్పించినవారిలో టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, టిఆర్ఎస్ నాయకులు మొండితోక జయాకర్, మాజీ సర్పంచ్ యంగల దయామణి, మాజీ ఎంపిటిసి యంగల మారత్తమ్మ, మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు బలుగూరి అచ్చయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు యంగల అమరయ్య, ఆర్టిసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు షేక్ షాజహాన్, టిఆర్ఎస్ సెల్ మండల అధ్యక్షులు యంగల కనకయ్య, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు అబ్బూరి బాబు, ఎంఆర్పిఎస్ గ్రామశాఖ తోటపల్లి రాజశేఖర్, టిడిపి శాఖ అధ్యక్షులు చావా శేషగిరిరావు తదితరులున్నారు.

# మాముసూరు విద్యార్థులకు సైకిల్స్ పంపిణీ

**ఆగస్టు 2 ప్రభాతవార్త ఎర్రుపాలెం:**



మండల పరిధిలోని మాముసూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైకిల్స్ పంపిణీ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వెంకమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిల్స్ అందించారు. భీమవరం గ్రామానికి చెందిన దాత యరమల పూర్ణచంద్రారెడ్డి వితరణతో... చోప్పకట్లపాలెం నుంచి వస్తున్న విద్యార్థులకు ఒక్కొక్కరికి...ఒక సైకిల్ చొప్పున ఇవ్వటం జరిగింది. దాతల సహాయం ఉంటే ప్రభుత్వ పాఠశాల బలోపేతం అవుతాయని, వెంకమ్మ అన్నారు. కార్యక్రమంలో శైలజ, పుల్లయ్య వ్యాయామ ఉపాధ్యాయులు మారాబత్తుల జమలయ్య, కోట బాబి, శంకర్, లక్ష్మీ, విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు ఉన్నారు.

# రైల్వే గేటు వద్ద అడిగాపులు కాస్తున్న గోవిందాపురం(ఎ) గ్రామ ప్రజలు..

**బోనకల్, ప్రభాతవార్త:**



కొద్ది నిమిషాల వ్యవధిలోనే రైల్వే గేట్ మూసివేయడంతో గోవిందాపురం (ఎ )గ్రామ ప్రజలు నానా అవస్థలు పడుతు అడిగాపులు ఏర్పడింది. విజయవాడ కాజీపేట ప్రధాన రైల్వే మార్గంలో మూడో లైన్ నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. అంతేకాకుండా ప్రస్తుతం ఉన్న గేటు సమీపంలో అండర్ రైల్వే బ్రిడ్జి మంజూరు అయింది. కానీ నిర్మాణ పనులు చేపట్టకపోవడంతోఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మూడో లైన్ నిర్మాణం పనులు జరుగుతుండటం తో పాటు ఈ మార్గంలో 10 నిమిషాలకు రైలు ఏదో ఒక లైన్ పై వస్తుంది. ఈ కారణంగాగ్రామ సమీపంలో ఉన్న రైల్వే గేటును పదే పదే మూసి వేయటంతో వాహనదారుల తో పాటు ఆ గ్రామ ప్రజలు. విద్యార్థులు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందాని పోతున్నారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమైన ఆరోగ్యాన్నిస్తుంది...

## - ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు అందించాలి...

## - తల్లిపాల వారోత్సవాల్లో సూపర్వైజర్ రమాదేవి వెల్లడి...



**బోనకల్, ప్రభాతవార్త:**



తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమైన ఆరోగ్య నిస్తుందని సూపర్వైజర్ పి.రమాదేవి తెలిపారు. మండల పరిధిలోని రామాపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలకు శనివారం ఆమె హాజరయ్యారు ఈ సందర్భంగా సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ కు గంట లోపు తల్లిపాలు పట్టిస్తే ఆరు రకాలకు సంబంధించిన వ్యాధులు సక్రమించవని ఆమె అన్నారు ఆరు నెలల వరకు తల్లిపాలు తాపించుటవలన పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు ఎట్టి పరిస్థితుల్లో ఆరు నెలల లోపు బిడ్డలకు తేనే,గేద పాలు గాని తాపించవద్దని వాటి ద్వారా పుట్టిన బిడ్డలు బలహీనులుగా మారి అనేక రకాల వ్యాధులకు గురవుతారన్నారు శ్రేష్టమైన ఆరోగ్యం పరిపుష్టి ఉండాలంటే అనేక పోషకాలు తల్లిపాల ద్వారానే వస్తుందని ఆమె సూచించారు అంతేకాకుండా బాలింతలు ఎక్కువగా పోషకాలు కలిగిన పౌష్టికాహారం తీసుకోవాలని అప్పుడే బిడ్డకు పోషకా శక్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుంకర నవీన్, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణమ్మ, ఉపాధ్యాయులు కేశవరావు, ఏఎన్ఎం టీ.జయమ్మ అంగన్వాడీ టీచర్లు తేలూరి నాగమణి, ఆశా కార్యకర్త టేకుమట్ల రేణుక ,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ మండల మాజీ బిఆర్ఎస్ అధ్యక్షులు వీరయ్యను పరామర్శ

**బోనకల్, ప్రభాతవార్త:**

మండలం పరిధిలోని చిరునోముల గ్రామానికి చెందిన రేగళ్ల వీరయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల రాజు శనివారం ఆయనను పరామర్శించిఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ గరపాకుల రాఘవ కుమారుడు నాగేంద్రబాబు సాయి కృష్ణ లను పరమశించి అనంతరం స్థానికులతో కలిసి స్థానిక పరిస్థితుల అడిగి తెలుసుకున్నారు



# భద్రాద్రి జిల్లాకు రాష్ట్ర స్థాయి సంపూర్ణత అభియాన్ అవార్డు..

**- గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ కలెక్టర్ జితేష్ వి. పాటిల్..**





కొత్తగూడెం, ఆగస్టు 2 – ప్రభాతవార్త: వెనుకబడిన జిల్లాల ప్రగతికి కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్ తీసుకొచ్చిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో అభివృద్ధి సూచికలన్నింటినీ సమర్థంగా సాధిస్తూ భద్రాద్రి జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా రాజ్ భవన్‌లో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌కు అవార్డు ప్రధానం చేశారు. నీతి అయోగ్ ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధిలో భాగంగా విద్య, ఆరోగ్యం, వైద్యం, వ్యవసాయం, మౌళిక వసతులు, సామాజిక సంక్షేమం వంటి ఆరు ముఖ్య సూచికలపై 100 శాతం అభివృద్ధి లక్ష్యంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమం చేపట్టబడింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈ ఆరు సూచికలలో మూడు సూచికలపై శాతం సంపూర్ణత సాధించి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందింది. అంతేకాక, గుండాల మండలం బ్లాక్ స్థాయిలో ఐదు సూచి కలను విజయవంతంగా పూర్తి చేసి ఆకాంక్షిత బ్లాక్‌లలో అగ్రస్థానంలో నిలిచింది. నీతి ఆయోగ్ అధికారి బృందాలు చేసిన సమీక్షల ఆధారంగా జిల్లా స్థాయిలో భద్రాద్రి కొత్తగూడెం ను అవార్డు కోసం ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... ఈ అవార్డు రావడం జిల్లాలోని అధికార యంత్రాంగం, మండల అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది మరియు ప్రజల చొరవకు గుర్తింపుగా నిలిచింది అని అన్నారు. ప్రతి గ్రామానికీ అభివృద్ధి కల్పించాలన్న సంకల్పంతో అన్ని శాఖలు సమన్వయంతో పని చేశాయి అని, ప్రతి సూచికపై కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లడం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. ఈ అవార్డు మాకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. అభివృద్ధిలో స్థిరత్వం ఉండాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం. ముందుగానే ప్రణాళికలు రూపొందించి, సమర్థవంతంగా అమలు చేస్తే మరింత ప్రగతి సాధించవచ్చు అన్నారు. భవిష్యత్తులో జిల్లా మరిన్ని రంగాల్లో ఆదర్శంగా నిలబడేలా చర్యలు కొనసాగుతాయని కలెక్టర్ తెలిపారు.

# ఆదివాసీ గిరిజన తెగల సంస్కృతి, సాంప్రదాయాల గ్రంథం ఏర్పాటు

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**




భద్రాచలం, ప్రభాతవార్త : ఆదివాసి గిరిజన తెగలకు సంబంధించిన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, అంతరించిపోకుండా నేటి తరానికి మరియు ముందు తరాల యువతీ యువకులు తెలుసుకునే విధంగా ఇలవేల్పుల గ్రంధాన్ని రూపొందిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం ఐటీడీఏ ప్రాంగణంలోని పీఎంఆర్సి భవనంలోని సమావేశ మందిరంలో ఆదివాసి కోయ ఇలవేల్పుల చరిత్ర, సాంస్కృతి సాంప్రదాయాల గ్రంథస్థం కొరకు తలపతులు మరియు ఆర్తి బిడ్డలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఆర్తి బిడ్డలు, తలపతులు వారి సాంప్రదాయం మరియు ఇలవేల్పుల కట్టుబాట్లు, ఆచార వ్యవహారాల గురించి వివరించిన అంశాలను ఆయన పూర్తిగా అవగాహన చేసుకున్న అనంతరం మాట్లాడుతూ వర్తమాన కాలాన్ని దృష్టిలో పెట్టుకొని రాబోయే తరానికి ఆదివాసుల చరిత్ర పూర్తిస్థాయిలో తెలుసుకోవడానికి అలాగే మన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, పూజా విధానం అంతరించిపోకుండా నేటి తరానికి ముందు తరాలకు మరియు ఖండాంతరాలకు తెలిసే విధంగా 5 గోత్రాలు మరియు ఇలవేల్పులకు సంబంధించిన తలపతులను, ఆర్తి బిడ్డలను బృందాలుగా ఏర్పాటు చేసి మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో ఇలవేల్పులకు సంబంధించిన పూర్తి చరిత్రను సేకరించడం జరిగిందని, ఒక్కొక్క ఆదివాసి తెగలకు సంబంధించిన గిరిజనుల ఆచార వ్యవహారాలు, పండుగలు మరియు పూజా విధానము, ఆహార నియమాలు అన్ని క్రోడీకరించి గిరిజన తెగల పాతతరం పెద్దమనుషులను సంప్రదించి సేకరించడం జరిగిందని అన్నారు. ఈ ఐదు బృందాలు సేకరించిన ఇలవేల్పుల చరిత్రను వివిధ తెగల తలపతులకు, ఆర్తి బిడ్డలకు విపులంగా వివరిస్తారని, వారి ఇలవేల్పులకు సంబంధించిన చరిత్ర కచ్చితంగా ఉన్నది లేనిది తెలియజేయాలని, తలప తులు సూచించిన విధంగానే ఈ యొక్క గ్రంధాన్ని రూపొందిస్తామని ఏమైనా తప్పులుంటే సరిదిద్దుతామని అన్నారు. ఈ ఇలవేల్పుల చరిత్రను వెయ్యి సంవత్సరాల వరకు అయినా చెక్కుచెదరకుండా జాగ్రత్త పరచడానికి ప్రయత్నిస్తున్నామని, ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ రమేష్, రిటైర్డ్ ఏసిఎంఓ రమణయ్య, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, తలపతులు మరియు ఆర్తి బిడ్డల సంఘ నాయకులు జగపతిరావు, కోటేశ్వరరావు, చలపతిరావు, పోషాలు, ములుగు, మహబూబాబాద్, ఖమ్మం, వరంగల్, కొత్తగూడెం జిల్లాల తలపతులు, ఆర్తి బిడ్డలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ దినోత్సవ విజయవంతానికి అన్ని విధాల సహకారిస్తా

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త : ఆగస్టు మాసం 9వ తేదీన జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఎటువంటి లోటు పాట్లు జరగకుండా గత సంవత్సరం కంటే ఘనంగా జరుపుకోవడానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఆదివాసి గిరిజన సంఘ నాయకులకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. శనివారం ఐటిడిఏ సమావేశం మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ ఆదివాసి తెగల సంఘాల నాయకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆదివాసి గిరిజనుల సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభుత్వం తరఫున విడుదలైన సంక్షేమ పథకాల చాయ చిత్ర ప్రదర్శనశాలల ఏర్పాట్లు, ట్రైబల్ కల్చర్, మహనీయులకు శ్రద్ధాంజలి ఘటించడం, అన్ని ఆదివాసి సంఘాలతో ఘనంగా ర్యాలీ నిర్వహించడం, ప్రముఖుల ప్రసంగాలతో పాటు, ఆదివాసి గిరిజనుల ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలతో పాటు పర్యావరణ పరిరక్షణకు మరియు వ్యవసాయం చేసుకునేటప్పుడు భూమి పండుగ చేయడం వారి యొక్క ఆచారమని అలాగే వారి యొక్క హక్కులను కాపాడుకోవడానికి సమాజానికి తెలియజేసే స్థాయికి ఈరోజు ఆదివాసి గిరిజనులు ఎదిగారని వీరి సంక్షేమం కోసం ఐటీడీఏ ను ఏర్పాటు చేయడం జరిగిందని, సమన్వయ కమిటీ సభ్యులు అందరూ కోఆర్డినేషన్తో ఏ తప్పులు జరగకుండా చూడాలని,, 500 సంవత్సరాల క్రితం ఆచరించిన గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు మరియు ఆచార వ్యవహారాలు వారి గోత్రాలు 3000 సంవత్సరాలైనా చెక్కుచెదరకుండా ఉండడానికి మరియు రాబోయే తరానికి తెలియజేయడానికి వివిధ తెగల తలపతులు, ఆర్తి బిడ్డల సమక్షంలో సేకరించిన వివరాలను పూర్తిస్థాయిలో రూపొందించి ఆగస్టు 9న ఆవిష్కరించడానికి ప్రయత్నిస్తున్నామని అందుకు కార్యాచరణ కమిటీ సభ్యులు మీ యొక్క సలహాలు సూచనలు అందించి ఇలవేల్పుల గ్రంథమును పూర్తిస్థాయిలో రూపుదిద్దుకునేలా సహకారం అందించాలని, అలాగే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని వివిధ ఆదివాసి సంఘాల ప్రతినిధులు మరియు అధికారులతో ఐక్య కార్యాచరణ కమిటీ నియమించి కమిటీ సూచనలు మేరకు ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని, ఆదివాసి సంఘ నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, మేనేజర్ ఆదినారాయణ వివిధ ఆదివాసి సంఘాల నాయకులు రమణయ్య, ఉదయం కృష్ణ, చినబాబు దొర, కుంజ ధర్మ, మురల రమేష్, శ్రీరామ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను సంఘ నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు.

# మంచితనానికి దక్కిన గౌరవం...

**- సీఐగా పదోన్నతి పొందిన ట్రాఫిక్ ఎస్సై నరేష్**

**- ప్రముఖుల అభినందనలు**



కొత్తగూడెం క్రైం, ఆగస్టు 2 – ప్రభాతవార్త: "ఏదో ఆశించి చేయడం కంటే... మనకు తోచినంత మంచి చేసుకుంటే వెళ్తే.. అదే మంచి మనల్ని ఉన్నత స్థానాలకు చేరుస్తుంది" అనే మాట ఇప్పుడు నిజమైంది... తాను నమ్ముకున్న వృత్తిని దైవంగా భావించి అకుంఠిత దీక్షతో తాను డ్యూటీ సమయాన్ని దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకుంటూ అందరి ప్రశంసలు అందుకుంటున్న ట్రాఫిక్ ఎస్సై వత్తిలో ఒక మంచి గుర్తింపు సాధించారు. తనకెందుకులే డ్యూటీ చేసుకుంటే చాలు.. నెలనెలా జీతం వస్తుందని కదా అని అనుకోకుండా ట్రాఫిక్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అనునిత్యం వాహన తనిఖీలు నిర్వహిస్తూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి, ఎలాంటి పత్రాలు లేకుండా, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారికి మంచిమాటలు చెప్పి ఇకముందు వారు మద్యం సేవించకుండా ఉండేలా అవగాహన కల్పించేవారు. మద్యం సేవించి వాహనాలు నడపటం వల్ల కలిగే నష్టం గురించి వారికి అర్థమయ్యే విధంగా చెప్పడంతో సరిపెట్టుకోకుండా ఓ స్నేహితుడిలా, సోదరుడిలా ప్రతీ ఒక్కరితో మాట్లాడుతూ తన విధులు నిర్వర్తించేవారు. అలాంటి మంచి మనిషికి అరుదైన గౌరవం దక్కింది. ట్రాఫిక్ ఎస్సైను ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా పదోన్నతి కల్పిస్తూ డిషనల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మల్టీ జోన్ 1 హైదరాబాద్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం నలుగురికి పదోన్నతి కల్పిస్తూ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అందులో కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సైకి కి చోటు దక్కింది. ఈ సందర్భంగా సీఐగా పదోన్నతి పొందిన ట్రాఫిక్ ఎస్సై నరేష్‌కు పలువురు ప్రముఖులు, పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేకఅభినందనలు తెలిపారు.

# వార్త కథనానికి స్పందన...

**-ఉద్యోగంలో అలసత్వం సమాజ వికాసానికి చేటు ...**

**-ఎంఈఓ అబ్రహం**



కొణిజర్ల ఆగస్టు 02 ప్రభాత వార్త : ఉపాధ్యాయులు తమ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడంలో అలసత్వం వహిస్తే సమాజ వికాసానికి చేటుగా మారుతుందని, అలాంటి వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం తప్పవని అన్నారు. శనివారం మండల పరిధిలో చిన్నమనగాల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను సమయపాలన లేకుండా నడుపుతూ నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్న తీరుపై అంతా నా ఇష్టమే.. అనే కథనం ప్రభాతవార్త దినపత్రికలో వచ్చిన వార్త విధితమే, ఇట్టి వార్తపై స్థానిక కొనిజర్ల మండల విద్యాశాఖ అధికారి స్పందించి, శనివారం మధ్యాహ్న సమయంలో చిన్నమునగాల ప్రాథమిక పాఠశాలలను సందర్శించి తనిఖీ చేసి,సమయపారం లేకుండా పాఠశాలను నడిపిన వ్యవహారంపై స్థానిక ప్రధానోపాధ్యాయురాలు సత్యవతిని అడిగి తెలుసుకొని హెచ్చరించి, వారినుండి వ్రాతపూర్వకమైన వివరణ తీసుకోవడం జరిగిందని, ఇట్టి రిపోర్ట్ ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థుల హాజరు, వారికి అందుతున్న విద్య ప్రమాణాలను టీచర్లను అడిగి తెలుసుకుని, అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారిలో విషయ పరిజ్ఞానం ఎలా ఉందో తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ తమ తమ ఉద్యోగ బాధ్యతలు ఖచ్చితత్వంతో నిర్వర్తించాలని, నిర్లక్ష్య ధోరణితో అలసత్వం ప్రదర్శిస్తే సమాజ వికాసం దారితప్పి వికృత రూపంలో చేటుగా మారుతుందని తెలిపారు. అలాంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించినారు,సమాజంలో రేపటి భవిష్యత్తు తరానికి ఉన్నత మేధో విలువలు కలిగిన పౌరులను అందించాలంటే విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసింపజేసి , ఉన్నత శిఖరాలకు చేరవేసే గురుతర బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉన్నదనే సత్యాన్ని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కూడా గుర్తెరిగి బాధ్యతతో విద్యార్థులకు అత్యున్నతమైన విద్యాబోధన అందించి, వారిని సమాజంలో వికసింపచేసేలా కృషి చేయాలని కోరారు.



# కష్టపడి పని చేసిన కార్యకర్తకు న్యాయం జరుగుతుంది

**-ఆర్ జి.పి.ఆర్.ఎస్ సదస్సులో వక్తలు**

ప్రభాతవార్త/ ఖమ్మం : కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసిన ప్రతి నాయకుడికి కార్యకర్తకి గుర్తింపు లభిస్తుందని రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ నాయకులు అన్నారు. శనివారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పువ్వాడ దుర్గాప్రసాద్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జాతీయ నిర్వాహకులు గంటా వినయ్ నాయుడు ,రాష్ట్ర సమన్వయకర్త మహ్మద్ జావేద్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు . తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడి పని చేసిన కార్యకర్తలను గుర్తించడంలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరిగింది, దీంట్లో భాగంగా ఎవరైతే కష్టపడి పని చేసినారు, వారిని నాయకులుగా తీర్చిదిద్దడానికి ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర మొత్తంలో ఇంప్లిమెంట్ చేయాలని పార్టీ భావిస్తుంది ,దాంట్లో భాగంగానే జిల్లాలో సమావేశం నిర్వహించడం జరుగుతుంది అన్నారు . ఈ సందర్భంగా ప్రతిసారి కాంగ్రెస్ పార్టీ విజయం కోసం మీరందరూ నిరంతరం కృషి చేయాలని దిశా నిర్దేశం చేస్తున్నాము ,దీన్ని దృష్టిలో పెట్టుకొని పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని, మీ అందరికీ తెలియజేస్తున్నాను, స్వర్గీయ రాజీవ్ గాంధీ ఈ కార్యక్రమంలో భాగంగా ఆనాడు రోజ్ గార్ యోజన పథకం,18 సంవత్సరాలకు యువతకు ఓటు హక్కు కల్పించటం లాంటి చారిత్రాత్మక నిర్ణయాలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు టి పి సి సి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, ఏఐసిసి సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటబాబా, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వ బాలగంగాధర్ తిలక్,మలీదు వేంకటేశ్వరరావు, కమర్తపు మురళీ,పల్లెబోయిన భారతి చంద్రం,మిక్కిలినేని మంజుల నరేంద్ర, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ,పాకాలపతివిజయనిర్మల శేషగిరి, గజ్జల లక్ష్మీ వెంకన్న, రావూరి కరుణ సాయిబాబు,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయికుమార్, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, నరాల నరేష్ , మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావుమరియు జిల్లా లోని బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజి జడ్పీటీసీ లు, మాజి యం పి టి సి లు, మాజి కౌన్సిలర్ లు, ప్రస్తుత మాజి కార్పొరేటర్లు, డివిజన్ అద్యక్షులు,అనుబంధ సంఘ మండల అద్యక్షులు , ముఖ్య నాయకులు కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.




# బాలల సదనం పిల్లలందరూ జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-చిన్నారులకు ఇస్రో ల్యాబ్ సందర్శనార్థం టూర్‌కు ప్రణాళిక సిద్ధం చేయాలి**
**-బాల సదనంలోని పిల్లలకు ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, ఆగస్టు 02, ప్రభాత వార్త: బాలల సదనంలో ఉన్న పిల్లలందరూ జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శనివారం ఖమ్మం నగరంలోని బాల సదనంను జిల్లా కలెక్టర్ సందర్శించారు. బాలల సదనంలో సుందరీకరించిన ప్రాంగణాన్ని, వాలీబాల్, షటిల్ కోర్టు వద్ద ఆడుకునే ప్రదేశంలో రాళ్ల లేకుండా చూడాలని, ఇంకా మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.శిశుగృహలోని పసిపాపలతో కలెక్టర్ కాసేపు సరదాగా గడిపారు. బాలల సదనంకు అర్హులు ఎవరైనా పిల్లల దత్తత కోసం దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ పిల్లలను దత్తత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. శిశు గృహలో సంవత్సరం నిండిన చిన్నారి బర్త్ డే సందర్భంగా చిన్నారితో కలిసి జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సి.డబ్ల్యూ.సి చైర్ పర్సన్ భారతరాణి లతో కలిసి కలెక్టర్ బాలల సదనం పిల్లలకు ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులు అందించడం ద్వారా భవిష్యత్తులో ఏదైనా అనారోగ్య పరిస్థితులు వస్తే ఆసుపత్రిలో మంచి వైద్యం ఉచితంగా అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రభుత్వం 10 లక్షల వరకు వైద్యానికి చెల్లిస్తుందని, ఆరోగ్య శ్రీ కార్డు జీవితాంతం ఉపయోగపడుతుందని అన్నారు. బాల సదనంలో ఉన్న ప్రతి ఒక్క పిల్లవాడికి సంబంధించి డాక్యుమెంట్, ఇతర రికార్డులు జాగ్రత్తగా లాకర్ లో భద్రపర్చాలని అన్నారు. బాల సదనం నుంచి వెళ్ళే సమయంలో పిల్లలకు వారి డాక్యుమెంట్లు పూర్తిగా ఒక ఫోల్డర్ లో పెట్టి అందించాలని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో కష్టాలు ఉంటాయని, వాటిని ధైర్యంగా ఎదుర్కొని పోరాడాలని, మనం భయపడితే కష్టం ఇంకా భయపెడు తుందని, ధైర్యంగా ఉంటే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. చదువుతో మనకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అవసరమైన వసతుల కోసం ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలను రెనోవేట్ చేస్తూ అక్కడ కౌన్సెలింగ్ చేసేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. బాలల సదనంలోని పిల్లలకు ఇస్రో ల్యాబ్ సందర్శనార్థం టూర్ వెళ్లేలా ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం జిల్లాకు మంచి మనస్సు ఉన్న కలెక్టర్ లు రావడం మన అదృష్టం అని అన్నారు. యూ.పి.ఎస్.సి. పబ్లిక్ పరీక్షలో జిల్లా కలెక్టర్ ఆల్ ఇండియా మొదటి ర్యాంకు సాధించారని, కలెక్టర్ ను ఆదర్శంగా తీసుకొని పిల్లలు జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు.పిల్లలు జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలంటే చదువు ఒక్కటే మార్గమని, బాలసదనంలో ఉన్న ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలని ఆమె సూచించారు. ప్రతి ఒక్కరూ సమాజానికి మేలు చేసేలా తయారు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సి.డి.పి.ఓ.,సి.డబ్ల్యూ.సి. చైర్ పర్సన్ భారత రాణి , డిసిపిఓ విష్ణువందన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# స్మార్ట్ కిడ్జ్ లో ఫ్రెండ్ షిప్ డే జోష్

ఖమ్మం, విద్యా విభాగం ఆగస్టు 2, ప్రభాత వార్త: స్నేహబంధం విశిష్టతను తెలియజేస్తూ స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం ముందస్తు ఫ్రెండ్షిప్ డే వేడుకలు నిర్వహించారు.పాఠశాల చిన్నారులు ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకొని మురిసిపోయారు. తమ మిత్రులకు మిఠాయిలు తినిపిస్తూ స్నేహ బంధాన్ని, ఆత్మీయతను చాటిచెప్పారు. పాఠశాలలో ప్రతి తరగతిలో విద్యార్థులు స్నేహితుల దినోత్సవ వేడుకల్లో సంబురంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ పురాణాల కాలం నుండి స్నేహబంధానికి విశిష్టత ఉందని తెలిపారు. ధనిక,పేద, కుల,మత,వర్గ బేధాలు లేకుండా స్నేహబంధం ఔన్నత్యాన్ని చాటి చెప్తున్నారు అని తెలిపారు. పూర్వకాలంలో శ్రీకృష్ణుడు కుచేలుడు,దుర్యోధనుడుకర్ణుడు తదితరుల స్నేహాలు ఇప్పటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. సోషల్ మీడియా యుగంలోనూ స్నేహబంధాలు పదిలంగా, రెట్టింపుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆపదలో ఉన్నప్పుడు వ్యక్తులకు మొదట గుర్తుకొచ్చే బంధం స్నేహితులేనని, ఈ స్నేహాలు చిరకాలం,జీవితాంతం మనుగడ సాగిస్తూనే ఉంటున్నాయని తెలిపారు.తమ పాఠశాలలో విద్యార్థుల్లో స్నేహ బంధాల విలువలను చాటి చెప్పేందుకు స్నేహితుల దినోత్సవాన్ని నిర్వహిస్తామని, దీని ద్వారా చిన్నతనం నుండే ఫ్రెండ్షిప్ విలువ తెలుసుకొని భవిష్యత్తులో మిత్ర బంధాన్ని కొనసాగిస్తూ ఆత్మీయంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# నేడు గజల్ శ్రీనివాస్ ఖమ్మం రాక



ఖమ్మం కల్చరల్ ఆగస్టు 2 ప్రభాతవార్త: ప్రముఖ గజల్ మాంత్రికుడు, ముమ్మారు గిన్నిస్బుక్ రికార్డు గ్రహీత డాక్టర్ గజల్ శ్రీనివాస్ ఆదివారం స్థానిక జెడ్పీ మీటింగ్ హాల్లో జరగనున్న ప్రపంచ తెలుగు మహాసభల సన్నాహక సమావేశంలో పాల్గొననున్నారు. వచ్చే ఏడాది జన వరి 3,4,5 తేదీలలో గుంటూరులో అంతర్జాతీయ తెలుగు మహాసభలు అంగరంగ వైభవ నంగా నిర్వహించనున్న నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో పలు జిల్లాల్లో జరుగుతున్న సన్నా హక సమావేశాల్లో గజల్ శ్రీనివాస్ పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆది వారం ఖమ్మంలోని జెడ్పీ మీటింగ్ హాల్లో ఈ సన్నాహక సమావేశానికి గజల్ శ్రీనివాస్ హా జరు కానున్నారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు ఆంధ్ర సారస్వత పరిషత్, వికాస వేదిక సాహిత్య సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో సాధనాల వేంకట స్వామినాయుడు అధ్యక్షతన 2026 జనవరి 3,4,5 తేదీలలో గుంటూరు లో అంగరంగ వైభవంగా 3వ ప్రపంచ తెలుగు మహాసభల సన్నాహకంగా కవిసమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ మహాసభల ప్రచార కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా డా గజల్ శ్రీనివాస్, మువ్వా శ్రీని వాసరావు, బి. సత్యనారాయణ, నామ వరపు, శుభాషిణి, రాంకుమార్, నామ పురషోత్తం, సునంద, జయవాసు, శైలజ, శ్రీని వాస్, భారతి, రామయ్య, రాజేంద్రర్, ఆవుల వీరభద్రం పాల్గొంటుండగా దేశిని విజయ్ కుమార్ మనిషత్వపుకొస అంచులో నామవరపు కాంతేశ్వర్ రావు అంతర్జ్ఞాపుస్తకాలు ఆవిష్కరణ ఉంటుందని సమస్య యకర్త రాజేష్ తెలిపారు. తదుపరి కవిసమ్మే. ళనం నిర్వహించడం అతిథుల చేత సత్కారం ఉంటుందని తెలియజేశారు.

# 19వ డివిజన్లో సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులు అందజేసిన కార్పొరేటర్ చామకూరి

ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు 2 ప్రభాత వార్త. ఖమ్మం నగరంలోని 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ నలుగురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు శనివారం అందజేయడం జరిగినది. ఈ ఈ సందర్భంగా కార్పొరేటర్ చామకూరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్యం చేయించుకోలేని వారికి సహాయం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుతుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వం అని. 16 నెలల కాంగ్రెస్ పాలనలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు .కార్యక్రమంలో పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, రాజు, వరికోటి భాస్కర్, శ్యామల, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య, మాజీ కార్పొరేటర్ సీతల నాగేశ్వరావు, రామనాథం తదితరులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- అర్హులందరికీ పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నాం**

**- పేదల కడునింపేందుకే సన్న బియ్యం పంపిణీ**

**- రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 2:



రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందించి సన్న బియ్యం పంపిణీ చేసి పేదల కడుపు నింపడమే లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుందని నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలో ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గల జివిఆర్ ఫంక్షన్ హాల్ లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమనికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను, కళ్యాణ లక్ష్మి చెక్కులను, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. అందులో భాగంగా రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయడమే కాకుండా రైతు భరోసా కింద ప్రతి ఎకరాకు 6000 చొప్పున పంట ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుంది అన్నారు. నిరుద్యోగ యువత కోసం ఉద్యోగాల కల్పన కోసం నోటిఫికేషన్ జారీ చేసి ఉద్యోగాలు ఇచ్చి ఉపాధి పొందేలా చేయడం జరుగుతుందన్నారు. గృహ లక్ష్మీ పథకంలో అర్హులందరికీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వటమే కాకుండా గృహ అవసరాలకు వాడే గ్యాస్ 500 రూపాయల సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళలందరికీ ఉచిత బస్ రవాణా సౌకర్యం కలిగించడమే కాకుండా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గడిచిన పది సంవత్సరాలలో ఏ ఒక్కరికి కనీసం రేషన్ కార్డు సైతం గత ప్రభుత్వం అందజేయలేదని విమర్శించారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా వెంటనే నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఈ ప్రక్రియ నిరంతరం జరుగుతుందని మరి కొంతమంది అర్హులను గుర్తించి వారికి సైతం నూతన రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ ఆయాంలో ఏ పేదవానికి కనీసం ఉండడానికి ఇల్లు మంజూరు చేయలేదని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన పేద ప్రజలందరికీ రాజకీయ పార్టీలకు అతీతంగా పారదర్శకంగా ఇందిరమ్మ కమిటీల సహకారంతో స్థానిక అధికారులు నిజమైన అర్హులందరికీ ఐదు లక్షల రూపాయల విలువ చేసే ఇందిరమ్మ ఇల్లు సొంత స్థలం ఉన్న వారికి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఇచ్చే 3500 ఇల్లే కాకుండా అదనంగా 1000 ఇస్తూనే రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవతో మరో 1500 ఇల్లు తాను మంజూరు చేయించడం జరిగిందని ఆయన అన్నారు. నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత కళ్యాణి లక్ష్మి పథకంలో అర్హులైన ప్రతి పేద వారికి తమ కూతురు వివాహానికి లక్ష 116 రూపాయలు కానుకగా ఇవ్వడం జరుగుతుందన్నారు. అనారోగ్య సమస్యతో బాధపడి అప్పులు చేసి వైద్య సహాయం పొందిన వారికి ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి సహాయనిధి తో వారికి ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి పేదవానికి కనీస అవసరానికి ఉపయోగపడే ప్రతి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించి అందజేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులు పంపిణీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని ఇప్పటికీ రానివారు అధైర్య పడాల్సిన అవసరం లేదని తాను స్వయంగా వారికి మరుదపాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. పేదలందరికీ ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఉండాలని ఆయన కోరారు. అదేవిధంగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం తాను ఎప్పుడూ సిద్ధంగా ఉన్నానని ఆ క్రమంలోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ను తన హయాంలోని మంజూరు చేయించడం జరిగిందన్నారు. బి టి పి ఎస్ స్థాపించడం వల్ల ఎంతో మందిస్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దక్కయన్నారు . అదేవిధంగా గ్రామాల్లో మట్టి రోడ్లు లేకుండా చేసే లక్ష్యంతో కోట్ల రూపాయల నిధులతో సిసి రోడ్ల నిర్మాణం చేయడం జరిగిందన్నారు. మండలంలో 9 బీటీ రోడ్లను ఇప్పటికే మంజూరు చేసి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంత అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి శక్తి వంచన లేకుండా తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ గోపాలకృష్ణ ఎంపీడీవో సునీల్ శర్మ ఎంపీ ఓ వెంకటేశ్వరరావు విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ మండలస్థాయి అధికారులు, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి గంగిరెడ్డి వెంకటరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గుట్టయ్య బండారు సాంబయ్య యువజన నాయకులు కొరస ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం

**- పాల్గొన్న మణుగూరు ఏడీఈ ఉమారావు**

**- విద్యుత్ పొదుపు, సరైన వాడకంపై అవగాహన**



కరకగూడెం, ప్రభాతవార్త:

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని రైతుల పొలాల వద్ద ఖిపొలం బాటఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరు డివిజన్ ఏడీఈ ఉమారావు మోటార్ల వినియోగం, విద్యుత్ పొదుపు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, లోవోల్టేజ్ సమస్యలు, ట్రాన్స్ ఫార్మర్ల నిర్వహణ వంటి అంశాలపై రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే మోటార్లను సరిగ్గా ఎలా ఉపయోగించాలి, తద్వారా విద్యుత్ ఎలా ఆదా చేయవచ్చో వివరించారు. నాణ్యతలేని మోటార్ల వల్ల విద్యుత్ వృథా అవుతుందని, సరైన ప్రమాణాలతో ఉన్న మోటార్లను ఉపయోగించాలని సూచించారు. ముఖ్యంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు. కంచెలకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వవద్దని, వైర్లు తెగిపడినప్పుడు లేదా మరమ్మతులు అవసరమైనప్పుడు వెంటనే విద్యుత్ శాఖకు తెలియజేయాలని సూచించారు. ఈ ఖిపొలం బాటఖి కార్యక్రమం ద్వారా రైతులు తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేయాలని, విద్యుత్‌ను సమర్థవంతంగా, సురక్షితంగా ఎలా ఉపయోగించాలో అవగాహన పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ నరేందర్ రెడ్డి, సబ్ ఇంజనీర్ రాజశేఖర్ లైన్ మైన్ రత్న శేఖర్, ఏఎల్ఎం రవీందర్, జేఎల్ఎంలు సాగర్, నర్సింహరావు, ఫీల్డ్ సిబ్బంది ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రచారకరపత్రం అవిష్కరణ



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 02 ః** మణుగూరు పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ పథకాలకు సంబంధించిన కరపత్రాన్ని రాష్ట్రకార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు శనివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నరేంద్రమోడీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలు సామాన్యులు, మధ్యతరగతి వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చిందని, ఈ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పట్టా భిక్షపతి, కామసాని వీరమధుసూదన్, కుంజా రామకృష్ణ, మురళీమోహన్‌రాజు, ఏనిక రామచంద్రయ్య, ఏనిక బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# ఈ నెల 4న పినపాక నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశం

**- మణుగూరు మండల బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 02 ః



ఈ నెల 4న పినపాక నియోజకవర్గస్థాయి బీఆర్ఎస్‌పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని మణుగూరులోని హనుమాన్ ఫంక్షన్‌హాలు నందు నిర్వహించనున్నట్లు ఆపార్టీ మణుగూరు మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు తెలిపారు. ఆయన శనివారం స్థానిక బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని 5నియోజకవర్గాల్లో నియోజకవర్గస్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశాలు ఏర్పాటుచేయాలని పార్టీ రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలమేరకు స్థానిక సంస్థల ఎన్నికలే ప్రధాన ఎజెండాగా ఈ నెల 4న ఉదయం 10గంటలకు పినపాక నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని బీఆర్ఎస్ మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, పీఏసీఎస్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ వార్డు మెంబర్లు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకులు తప్పక హాజరుకావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అడపా అప్పారావు, ఆవుల నర్సింహారావు, ముద్దంగుల కృష్ణ, తడికమల్ల ప్రభుదాస్, ఎడవల్లి వెంకటయ్య, దాసరి వెంకట్, వేర్పుల శంకర్, బోశెట్టి రవిప్రసాద్, గుర్రం సృజన్‌లు పాల్గొన్నారు.

# పీఎల్ఎఫ్ అలవెన్సు జీవో పట్ల హర్షం

**- టీఎస్‌పీఈయూ-1535 రాష్ట్ర అధ్యక్షులు ఎంఏ.నజీర్**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 02 ః



జెన్కో యాజమాన్యం కేటీపీఎస్ 7వ దశ, భద్రాద్రి థర్మల్ పవర్‌స్టేషన్(బీటీపీఎస్) లో పనిచేస్తున్న ఉద్యోగులకు 5శాతం పీఎల్ఎఫ్ అలవెన్సు మంజూరుచేస్తూ జీవో జారీచేయడం పట్ల తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ యూనియన్(టీఎస్‌పీఈయూ – 1535) రాష్ట్ర అధ్యక్షులు ఎంఏ.నజీర్ ఒక ప్రకటనలో శనివారం హర్షం వ్యక్తం చేశారు. పీఎల్ఎఫ్ అలవెన్సు మంజూరుచేసినందుకు జెన్కో సీఅండ్ఎండీ హరీష్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ జీవో లోని అంశాలను ప్రస్తావిస్తూ ప్రతినెలా 85 శాతం ప్లాంట్‌లోడ్ ఉన్న ఖర్మాగారాలకు ఈ అలవెన్సు వర్తిస్తుందని, ఈ ఆర్థికసంవత్సరం ప్రారంభనెల ఏప్రిల్ నుంచి ఈ అలవెన్సు ఉద్యోగులకు వర్తిస్తుందని ప్రకటనలో పేర్కొన్నారు. అలవెన్సులకు సంబంధించిన ఏరియర్స్ కూడా అందజేస్తారని ప్రకటన ద్వారా తెలిపారు. ఈ ప్రకటన విడుదల చేసినవారిలో యూనియన్ రీజనల్ అధ్యక్షులు బి.ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆర్.రాంచందర్, రాష్ట్రకమిటీ సభ్యులు ఏ.వెంకటేశ్వర్లు, సిద్దుల హుస్సేన్, జార్జి శ్రీనివాస్, ఎండీ.రఫీ, రాజామనోహర్, అనిల్ తదితరులు ఉన్నారు.

## ఉద్యమ కార్యాచరణకు సంబంధించిన విడుదల

**ఇల్లందు, అర్బన్, ఆగస్టు 2, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో విద్యారంగం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యూఎస్పిసి నిరంతరం పోరాడుతున్నది ఐక్య ఉద్యమాలతో పోరాడి అనేక సమస్యలు సాధించుకున్నా చరిత్ర ఉంది యూఎస్పిసి నాయకులు తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం చేపట్టబోయే ఉద్యమాలకు సంబంధించిన కార్యాచరణ కరపత్రాన్ని శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి అనంతరం గత పాలకులు నియంతృత్వ విధానం వల్ల ఐక్య ఉద్యమాలు నిర్వీర్యమైనవి. పి ఆర్ సి, బదిలీలు, ప్రమోషన్ల, 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు స్థానికతను గుర్తించి ఇవ్వాలని యూఎస్పిఎస్ కోరింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు పెండింగ్ డీఏలను పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించినారు. ఉద్యమాలకు ప్రాధాన్యతఇవ్వకుండా కాలయాపన చేశారు సమస్యలు పరిష్కరించకపోవడం వల్ల యూఎస్పిసి 3 దఫాలుగా ప్రభుత్వానికి



తెలియచేయాలని నిర్ణయించుకున్నది . గత నెల 24 నా మండల ఎం ఆర్ ఓకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆగస్టు 5న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు యూఎస్పిసి పిలుపు ఇచ్చింది. ధర్నా పోస్టర్ను ఆవిష్కరిస్తున్న జిల్లా టిపిటిఎఫ్ కార్యదర్శి గుగులోతు భాగ్య రావు, టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు బి వెంకటర్నా ప్రధాన కార్యదర్శి పి సర్వేశ్వరరావు, దత్తం, శివ, డీటీకే పూర్ణిమ , కాయం లక్ష్మీనారాయణ , బి రాములు , ఈ శంకర్ ,కే వెంకటేశ్వర్లు టీఎస్ యుటిఎఫ్, పి జయరాజు యుటిఎఫ్, జె శ్రీను యుటిఎఫ్ మొదలైన పాల్గొన్నారు.

## సింగరేణి అధికారుల విధానం సరికాదు

**ఇల్లందు టౌన్, ఆగస్ట్ 2, ప్రభాతవార్త:**

గిరిజన రైతు బానోతు శంకర్ ను దౌర్జన్యంగా నిర్బంధించిన సింగరేణి అధికారుల విధానం సరైంది కాదని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాదిగ జేఏసీ భద్రాద్రి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి మాదిగ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 29న పాత పూసపల్లి గ్రామ శివారులో బానోత్ శంకర్ తాను సొంత భూమిలో వ్యవసాయం చేస్తున్న తరుణంలో సింగరేణి ఎస్ అండ్ పి సి అధికారులు,



సిబ్బంది వచ్చి బానోత్ శంకర్ పై దురుసుగా ప్రవర్తించడం ఏమిటని ప్రశ్నించారు. అదేవిధంగా సింగరేణి వాహనంలో దౌర్జన్యంగా తీసుకుపోవడం జరిగిందన్నారు. ఎస్ అండ్ పీసీ కార్యాలయానికి తీసుకెళ్లి శంకర్ పై ఇష్టానుసారంగా వ్యవహరించిన వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఇల్లందుటౌన్, ఆగస్ట్ 2, ప్రభాతవార్త:**

ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, యువత బానిసవుతున్న డ్రగ్స్ నీలం పట్ల నేటి యువత, ప్రజలు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ సూచించారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్, స్టూడెంట్స్ కౌన్సిలింగ్ సమక్షంలో విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ కు బానిసలు కావద్దని, మంచి ప్రవర్తనతో మెలగాలని కోరారు. మీ మీద మీకు నమ్మకం ఉంటే ఉన్నతమైన స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడతారని, సైబర్ నేరగాళ్లు పంపించే లింక్స్ ను ఓపెన్ చేయవద్దని, ఏదైనా అత్యవసరమైతే 100 నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కళాశాల ప్రిన్సిపాల్




నీరజ, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రామ్ అధికారి తొర్రి జాన్, స్టూడెంట్ కౌన్సిలర్, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 అధికారి కాలం ప్రసాద్ బాబు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ ఇన్నోవేషన్ పర్సన్‌గా రాజశేఖర్‌కు ఘన సన్మానం

**ఇల్లందుటౌన్, ఆగస్ట్ 2, ప్రభాతవార్త:**

ఇల్లందు మండలంలోని కరెంట్ ఆఫీస్ ఏరియా అసిస్టెంట్ లైన్మెన్ విధులు నిర్వహిస్తున్న తీ. రాజశేఖర్ ఫీల్డ్ లో ప్రమాదాల బారిన పడకుండా కనిపెట్టిన ఎర్త్ రాడ్ చూసి అందరి మెచ్చుకొని బెస్ట్ ఇన్నోవేషన్ పర్సన్ గా రాజశేఖర్ ను శనివారం ఇల్లందు సబ్ డివిజన్ ఏడిఈ కోటేశ్వరరావు, టౌన్ ఏ ఈ సతీష్, ఇల్లందు రూరల్ ఏఈ హసీనా లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గుండాల ఏఈ జగదీష్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్



నాగయ్య, లైన్ ఇన్స్పెక్టర్లు చలమయ్య, రాధాకృష్ణ, శ్రీను, చారి, సబ్ ఇంజనీర్లు, లైన్మెన్లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సడన్ బంద్

### - గత ప్రభుత్వం మంజూరు చేసిన పనులను పూర్తి చేయాలి

**అశ్వాపురం(ప్రభాతవార్త):**

అశ్వాపురం మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో,మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ నేతృత్వంలో అశ్వాపురం లో బంద్ కార్యక్రమం నిర్వహించారు.అప్పటికప్పుడు అందుబాటులో ఉన్న నాయకులు,కార్యకర్తలతో,వర్తక సంఘాల సంపూర్ణ మద్దతు తో బంద్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు కొనసాగింది.ఈ సందర్భంగా ర్యాలీ మానవహారం కార్యక్రమం నిర్వహించారు. ర్యాలీ మండల పార్టీ ఆఫీసు నుండి ప్రారంభమై గౌతమీ నగర్ గేటు మీదుగా యస్ బి ఐ మీదుగా సెంటర్ కు చేరుకొని మానవహారం కార్యక్రమం నిర్వహించారు.వ్యాపారస్తులు స్వచ్ఛందంగా షాపులు బంద్ చేసి ఈ బంద్ మద్దతునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పినపాక మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావు అశ్వాపురం గ్రామ అభివృద్ధికి మెయిన్ రోడ్డు విస్తరణకు ,సెంటర్ లైటింగ్ కు,మెయిన్ రోడ్డుకు రెండు ప్రక్కలా డ్రైనేజీ కోసం నిధులు మంజూరు చేశారని,వీటిలో డ్రైనేజీ నిర్మాణం ఒక్కటే పూర్తి కాగా మిగిలిన పనులు కాంట్రాక్టర్ ,ఆర్ అండ్ బి శాఖ నిర్లక్ష్యం వలన నత్తనడకన సాగుతున్నాయని.రోడ్డు విస్తరణకు తవ్వి వదిలేశారని,వర్షాకాలం కంకర తేలి,రోడ్డు గుంటల మయమై ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని.వ్యాపారస్తులు వాహన రద్దీ కి వచ్చిన దుమ్ముతో అవస్థలు పడుతున్నారని,మరీ హోటల్ యజమానులు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ల యాజమానుల బాధ వర్ణనాతీతం అని,సంబంధిత ఆర్ అండ్ బి శాఖ వారు తక్షణమే స్పందించి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు .లేనిచో ప్రధాన రహదారి



దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు,అలాగే మండలంలో ఇంకా చాలా పనులు గత ప్రభుత్వ హయాంలోనే,,బిటి రోడ్లు, డ్రైనేజీ మంజూరు అయి ఉన్నాయని,వాటిని కొత్త ప్రభుత్వం వచ్చినాక తిరిగి శంకుస్థాపనలు కూడా చేశారని వాటిని కూడా త్వరగా పూర్తి చేసి ఈ మధ్య కాలంలో ప్రారంభోత్స వాలు చేసిన లోతువాగు, ఇసుకవాగు కార్యక్రమాల్లాగ చేసుకోవచ్చని స్థానిక ప్రజా ప్రతినిధులు ఈ సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి తదితర నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## సిహెచ్‌పిలో పనికోల్పోయిన కార్మికులకు ఉపాధి కల్పించాలి

**ఇల్లందు, అర్బన్, ఆగస్టు 2, ప్రభాతవార్త :**



ఇల్లందు ఏరియా సింగరేణి సిహెచ్‌పిలో పని కోల్పోయిన కార్మికులకు ఉపాధి కల్పించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఎస్‌సిసిడబ్ల్యూయు) రాష్ట్ర అధ్యక్షులు ఎండి రాసుద్దీన్, తెలంగాణ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.శనివారం ఇల్లెందు ఐఎఫ్టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంఘం ఇల్లందు ఏరియా కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. బొగ్గు నాణ్యత లేదనే పేరుతో కేటిసి నుండి బొగ్గు రవాణ నిలిపివేయడంతో ట్రాన్స్‌పోర్ట్,రైల్వే వ్యాగిన్లు ఆగిపోవడంతో వీటిపై ఆధారపడిన కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.సింగరేణి అధికారులు, ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కార్మికులందరికీ ఉపాధి కల్పించే విధంగా సిహెచ్‌పిని యధావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు.ఆర్ టీ ఏ పెంచినటువంటి లైసెన్స్ ఫీజులను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ స్కీం కార్మికులందరినీ పర్మనెంట్ చేసి కనీస వేతనం నెలకు26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటో,మోటార్,హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ అధ్యక్షులు రావూరి ఉపేందర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏరియా కార్యదర్శి డి.మోహన్ రావు, నాయకులు కొండపల్లి శ్రీనివాస్, నరాటి వెంకటేశ్వర్లు, ఆదేర్ల అంజయ్య, తొగర సామెల్, రామిశెట్టి నరసింహారావు, డి.నూనెశ్వరరావు, ఎ.మహేందర్, బి.లాలు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో జయశంకర్ జయంతిని నిర్వహించాలి

**ఇల్లందుటౌన్, ఆగస్ట్ 2, ప్రభాతవార్త:**

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఇల్లందు ఏరియాలో నిర్వహించాలని సింగరేణి బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లైజనింగ్ ఆఫీసర్ నాగ శేషు సూచనల మేరకు శనివారం ఏరియా జియం వీసం కృష్ణయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి బిసి అండ్ ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇల్లందు ఏరియా అధ్యక్షుడు పులి పూర్ణచందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాల మేరకు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వేడుకలను రాష్ట్ర ఉత్సవంగా జరుపుకునేందుకు సింగరేణి కాలరీస్ ఒక సర్క్యులర్ జారీ చేసిందన్నారు. ఇల్లందు ఏరియాలో కూడా ఉత్సవాలు ఘనంగా జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వే అధికారులు రామ్మూర్తి, వీటీసీ మేనేజర్ మహేష్, నాయకులు యాదగిరి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# రహదారి పునరుద్ధరణకు రూ.10కోట్లు మంజూరి

**- పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త:





మండల కేంద్రం అశ్వారావుపేటలో రూ.10కోట్లతో రహదారి పునరుద్దరణకు నిధులు మంజూరు కబడ్డాయి. ఈ మేరకు శనివారం అట్టి పనులను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కొబ్బరికాయకొట్టి ప్రారంభించారు. ఖమ్మం నుండి దేవరపల్లి రాష్ట్రీయ రహదారి అశ్వారావుపేట సమీపంలో రోడ్డు డ్యామేజ్ అయినందున దాని పునరుద్ధరణకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక నిధులు రాబట్టారు. ఈ క్రమంలో స్థానిక వికెడివిఎస్ రాజు కళాశాల నుంచి రింగ్ రోడ్డు వరకు బిటి రోడ్డు పునరుద్దరణతో పాటు దాని రెండు వైపులా 8.75 మీటర్లు మేర రోడ్డును వెడల్పు విస్తరించనున్నారు. ఈ మేరకు రూ.10 కోట్లతో బీటీ రోడ్డు, సెంట్రల్ గ్రేటింగ్, డ్రైనేజ్, డివైడర్ లు ఏర్పాటు చేయనున్నారు. పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ముఖద్వారమైన అశ్వారావుపేటను సుందరంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందని ఈ క్రమంలో ఒక్కొక్కటిగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్బి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి రమేష్, తుమ్మా రాంబాబు, వీరభద్రం, కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించకపోతే జరిమానాలు తప్పనిసరి

**- మున్సిపల్ కమీషనర్ నాగరాజు**

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త:



పట్టణంలోని చికెన్, మటన్, చేపల దుకాణ దారులు మున్సిపల్ నిబంధనలు పాటించకుంటే జరిమానాలు తప్పవని కమీషనర్ నాగరాజు హెచ్చరించారు. శనివారం స్థానిక భద్రాచలం రోడ్‌లో మాంసం దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ క్రమంలో నిబంధనలు పాటించని ఒక్కో దుకాణ దారునికి రూ.1000లు చొప్పున ఆరు దుకాణాలకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మాంసం విక్రయ దారులు పరిశుభ్రంగా ఉంచడంతోపాటుగా దుమ్ము, దూళి పడకుండా రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. నిబంధనలు పాటించకుంటే వ్యాపార లైసెన్సులను రద్దుచేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# పేటలో ఆకాంక్షిత జిల్లా స్థాయి కార్యక్రమం

**- పరిశీలించిన ఎమ్మెల్యే జారె**

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త:



మత్స్యశాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో ఆకాంక్షిత జిల్లా స్థాయి కార్యక్రమంను ఏర్పాటు చేశారు. స్థానిక రైతు వేదిక లో ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్న ఆకాంక్ష మేళ జిల్లాస్థాయి కార్యక్రమంను శనివారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సందర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా చేప నుండి ముల్లు వేరు చేయుట, చేప వ్యర్థాలు నుండి చేపల ఎరువులు తయారీ, చేప రసం తయారీ, సర్క్యులేటేడ్ అక్వాకల్చర్ సిస్టమ్ పై చేపట్టిన ప్రదర్శనను జారె పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ చేపల పెంపకం పై ఆసక్తి ఉన్నవారికి ప్రభుత్వం అందించే రాయితీలు ప్రభుత్వ ప్రోత్సాహకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మిడియం మంగ రాజు, నాగ పావని, కాంగ్రెస్ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలుర ఆకలి కేకలు...

దమ్మపేట రూరల్ ఆగస్టు 2 ప్రభాతవార్త :



సాంబార్ అంటే నీళ్లు, అన్నం అంటే ఉడకని ముద్ద, కుళ్ళిన కూరగాయలతో కూరలు మండల పరిధిలోని చీపురుగూడెం గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ఆవేదన ఇది.గిరిజన సంక్షేమానికి కేంద్రంగా ఉండాల్సిన ఆశ్రమ పాఠశాల ఆకలి కేకలతో మారు మ్రోగుతుంది. విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి. ఉడకని అన్నం, కుళ్ళిన కూరగాయల కూరలు, నీళ్ల సాంబార్ వండిన వంటలతో తినలేక కడుపులో మంట వస్తుందని దీనిపై ప్రశ్నిస్తే టీసి ఇచ్చి పంపిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మా మాట వినేవారు లేరు మమ్ములను పట్టించుకోండి సార్ అంటూ వీడియోలు బయటికి రావడంతో ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న నిర్వాకం బయటికి వచ్చింది. దమ్మపేట మండల కేంద్రంలో కార్యాలయం ఉన్న ఆశ్రమ పాఠశాలల బాధలు అధికారులకు చేరట్లేదు. అధికారులు తూతూ మంత్రంగా పర్యవేక్షణ చేసి చేతులు దులుపుకుంటున్నారు. కానీ భోజనం నాణ్యత సదుపాయాలపై వివరాలు సేకరించటం లేదన్న విమర్శ ఉంది. విద్యార్థులు అనారోగ్యం పాలైతే ఆసుపత్రికి తీసుకెళ్లే పరిస్థితి లేదని జ్వరం వస్తే ఇంటికి వెళ్లి పోవాలని సూచిస్తున్నారని విద్యార్థులు తెలిపారు.సంవత్సరాల తరబడి పాఠశాలకు కూరగాయలు, గుడ్లు ,పాలు, మాంసం వంటి నిత్యవసర లను సరఫరా చేసే కాంట్రాక్టర్ పై ఉపాధ్యాయులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

# వార్త ఎఫెక్ట్

దమ్మపేట రూరల్ ఆగస్ట్ 2 ప్రభాతవార్త :



జులై 30వ తేదీన వార్త దిన పత్రికలో ప్రచురితమైన ప్రమాదాల గొయ్యి.. వార్తా కథనానికి ఆర్ అండ్ బి అధికారులు స్పందించి మరమతులను చేపట్టారు. వార్త కథనానికి స్పందించి ప్రధాన రహదారిపై చర్యలు చేపట్టడంతో పట్టణవాసులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రమాదాల గొయ్యి...

దమ్మపేట రూరల్ జూలై 30 ప్రభాతవార్త:



ఇది మండల కేంద్రం నుండి పాల్వంచ వెళ్లే ప్రధాన రహదారి. గత కొంతకాలం క్రితం జయలక్ష్మి థియేటర్ వద్ద ప్రధాన రహదారిపై నీరు రోడ్డు పైకి ఉబికి వస్తున్నాడంతో ఆర్ అండ్ బి అధికారులు రోడ్డును తవ్వి కొత్తగా సిమెంట్ రోడ్డును ఏర్పాటు చేశారు. తారు రోడ్డుకు సిమెంట్ రోడ్డు సరిగా కలవకపోవడంతో వర్షానికి రోడ్డుపై పెద్ద గొయ్యి ఏర్పడింది. వాహనదారులకు రహదారిపై రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. రాత్రి వేళల్లో ప్రమాదకరంగా మారింది. ప్రమాదాలు జరగకుండా ఆర్ అండ్ బి అధికారులు రోడ్డుపై గొయ్యి పూడ్చడానికి చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.




# సోషల్ మీడియాలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

**- ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి**

**- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

దమ్మపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్ళి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సూచించారు. శనివారం మండలంలోని గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె పార్టీ శ్రేణులతో ప్రత్యేకంగా సోషల్ మీడియా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నుంచి సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొని సోషల్ మీడియా పరిజ్ఞానాన్ని అందించారు. సమాజంలో జరుగుతున్న టెక్నాలజీతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి వేగంగా చేరవేసే సాధనంగా సోషల్ మీడియాను ఉపయోగించాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే వివరించారు. ప్రజలతో నేరుగా మమేకమయ్యే వేదికగా సోషల్ మీడియా ఉండాలన్నారు. పల్లెపల్లెకు పార్టీ సంక్షేమ పథకాలు చేరేలా డిజిటల్ మాధ్యమాన్ని ఉపయోగించాలని సూచించారు. యువతతో పాటు మహిళలు కూడా సోషల్ మీడియాలో చురుకుగా ఉండాలని, సామాజిక మాధ్యమాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలనే స్పష్టమైన సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గంలో ఐదు మండలాలకు చెందిన గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీకి ఇటీవల నియమిత్కులైన సోషల్ మీడియా ఇంచార్జిలు, ఐదు మండలాల ముఖ్య నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కారం

**- సిడిపిఓ హేమసత్య**

దమ్మపేట రూరల్ ఆగస్టు 2 ప్రభాతవార్త :



తల్లిపాలు బిడ్డకు త్రాగించడం ఎంతో శ్రేయస్కారమని సిడిపిఓ హేమసత్య అన్నారు. శనివారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామంలో శ్రీమంత వేడుకల కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డలకు అందించవలసిన ఆవశ్యకతను, గర్భిణీలు పాటించవలసిన జాగ్రత్తలు, తీసుకోవలసిన పౌష్టిక ఆహారం తదితర అంశాలపై గర్భిణులకు అవగాహన కల్పించారు.శిశువు జన్మించిన వెంటనే తల్లి వద్ద ముర్రు పాలు తాగించాలని ఈ పాల వల్ల వ్యాధి నిరోధక శక్తి పెంపొందుతుందని పిల్లలు ఆరోగ్యంతో పాటు తల్లి ఆరోగ్యం కూడా బాగుంటుందని, తల్లి పాలు ఇవ్వడం ద్వారా రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధులనుండి కాపాడుకోవచ్చని తెలిపారు.కార్యక్రమంలో సూపర్వైజర్ బి. సాలమ్మ, కొమ్ముగూడెం జిపిలో టీచర్స్ ఆశ వర్కర్లు, హల్లులు గ్రామపంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల ఓట్ల పరిశీలన పనులు త్వరితగతిన చేయాలి

**తల్లాడ, ఆగస్టు 02, ప్రభాతవార్త :**

స్థానిక ఎన్నికల ఓట్ల పరిశీలన పనులు త్వరితగతిన చేయాలని ఎంపిడిఓ సురేష్‌బాబు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ సురేష్‌బాబు ఆధ్వర్యంలో మండల పంచాయితీ సెక్రటరీలతో శనివారం రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎంఎవై సెక్రటరీల అటెండెన్స్ పంచాయితీలలో పారిశుద్ధ్య అంశాలపై చర్చించారు. ప్రతి ఒక్క పంచాయితీ సెక్రటరీ అటెండెన్స్ విషయంలో ఆలస్యం చేయకూడదని, స్థానిక ఎన్నికల ఓట్ల పరిశీలన



పనులు త్వరితగతిన చేయాలని, పీఎంఏవై సర్వేని వేగవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ సురేష్‌బాబు, పంచాయితీ సెక్రటరీలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**- పెన్షన్లు పెంచి పెన్షన్ దారులను ఆదుకోవాలి**

**- 8న వైరాలో మందా కృష్ణ మాదిగ మహాసభను విజయవంతం చేయాలి**

**- ఎమ్మార్పీఎస్ మండలఇన్చార్జ్ చింతిరాల నాగభూషణం**

**కామేపల్లి, ఆగష్టు 2 ప్రభాతవార్త:**

వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, బోదకాలు పెన్షన్ దారులు, గీత కార్మికులు,చేయూత పెన్ష న్ దారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ కామేపల్లి మండ ల ఇన్చార్జ్ చింతిరాల నాగభూ షణం మాదిగ డిమాండ్ చేశా రు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాది గ పిలుపు మేరకు శనివారం కామేపల్లి మండలం పండితా పురంలో నిర్వహించిన మండ ల ఎంఆర్పిఎస్ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వృద్ధులు, వితంతులు, దివ్యాంగులు,గీత కార్మి కులు,బోధకాలు పెన్షన్ దారుల కు 2000 రూపాయల నుండి రూ.4 వేలు పెంచాలని కోరారు. దివ్యాంగులకు ఇస్తున్న 4000 రూపాయలను 6000 వరకు పెన్షన్ తక్షణమే పెంచి చెల్లించాలని డిమాండ్ చేస్తూ పండితాపురంలో చేయూత పెన్షన్ దారుల కమిటీ వేయడం జరిగింది.పెన్షన్ దారులను ఓటు కోసమే వినియోగించు



కుంటున్న ప్రభుత్వాలు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం లేద న్నారు.ప్రతిపక్ష పార్టీలు పెన్షన్ దారుల విషయంలో నోరు మెదపడం లేదని వాపోయారు .ఈ నేపథ్యంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో జర గబోయే వృద్ధులు, వితంతులు ,దివ్యాంగుల పెన్షన్ పెంచుటకై ఈనెల 8న వైరా లో నిర్వహి స్తున్న మహాసభకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొంటున్న ఆ సభకు పెన్షన్దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవం తం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, విహెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు గొడుగు రమేష్, ముదిరాజ్ చేయూత పెంచందారుల గ్రామ అధ్యక్షుడు మోదుగు ఆనందరావు, ఉపాధ్యక్షులు గంటా శ్రీను, ముదిరాజ్ ఆదోరి వీరమ్మ, మోదుగు రామారావు, మంద రవి, గుండ్ల వెంకన్న, శీలపాక ఉపేందర్, మోదుగు రమేష్, వేముల బుచ్చిబాబు, మంజుల రామారావు, దాసరి సురేష్, దాసరి సీతరాములు, దాసరి మాణిక్యం, దాసరి నాగరత్నం, గుండ్ల మరియమ్మ, ఆదోని భద్రమ్మ, గంధం వెంకట రాములు, శీలపాక సైదమ్మ,మోదుగు తిరుపమ్మ తదితరులు పాల్గొన్నా రు.

## బనకచర్ల ప్రాజెక్టుపై బిఆర్ఎస్ అధినేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించాలి

**- టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు**



**కామేపల్లి, ఆగష్టు 2 ప్రభాతవార్త:**

బనకచర్ల ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించాలని టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు అన్నారు.కామేపల్లి మండలం జాస్తిపల్లిలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,అయన కుమారుడు కేటిఆర్,అల్లుడు హరీశ్ రావులు బనకచెర్ల ప్రాజె క్టును ముందుపెట్టి ప్రాంతీయ విభేదాలు సృష్టించి తెలంగాణ లో తెలుగుదేశం ని ఎదగనీయ కుండా చేయాలనే దురుద్దేశం తో పని కట్టుకుని ప్రచారం చే స్తున్నారని విమర్శించారు. బనకచర్ల ప్రాజెక్ట్ పై రెండు రాష్ట్రాల విజ్ఞప్తులను కేంద్రం పరిశీలించి తన నిర్ణయం వెల్లడించినకా ఎవరికిరావసిన వాట వారికి రానప్పుడు మాట్లాడాలి తప్ప పనికట్టుకోని ప్రతిరోజు చెప్పిన అంశం పైనే పలుమార్లు అబద్ధాలు ప్రచారం చెయ్యటం కేసిఆర్ కుటుంబాని కి తగదని తెలిపారు.ఆనాడు తెలంగాణ బిల్లుకు వ్యతిరేకం గా పార్లమెంటులో ప్లకార్డులు పట్టుకున్న జగన్ స్నేహితుడు అయ్యాడు,కేసీఆర్ కు టిక్కెట్ ఇచ్చి ఓట్లు వెసి గెలిపించిన తెలుగుదేశం పార్టీ శత్రువు అయిందని అన్నారు.కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు రాయలసీమను రత్నాల సీమను చేస్తానని,రెండు రాష్ట్రాలు కత్తులు దూయటం అవసరం లేదని,కరచాలనం కావాలని భేషజాలు కు పోకుండా పెద్దన్న పాత్ర పోషిస్తానని అప్పుడు ప్రగతి భవన్‌లో ఇరువురు ముఖ్య మంత్రులు కుడికాలు పెట్టి నే డు ఎడమ కాలును చూపు తున్నారని తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రవహిస్తున్న గోదావరి,క్రిష్ణా నదుల నుండి ప్రతి ఎటా దాదాపు 3000 టీఎంసీల నీరు వృథాగా సముద్రం పాలవుతోం దని,ఆనాడు రిడిజైనింగ్ పెరు తో ఇంజనీరు అవతారమెత్తిన కేసీఆర్ నేడు ప్రజలకు ఎమి సమాదానం చెపుతారని అన్నా రు.అబివృద్ధిలో రెండు తెలుగు రాష్ట్రాలు ముందంజలో ఉండా లని నారా చంద్రబాబు నా యుడు పలు సందర్భాల్లో తన ఆకాంక్షను వెల్లడించారని, తెలుగుదేశం పార్టీ ఎదిగితే తన పార్టీకి మనుగడ కష్టమని కేసీఆర్ ఓర్వలేక, చంద్రబాబు నాయుడిపైన,తెలుగుదేశం పార్టీ పైన ఆంధ్రపార్టీ అని చెబుతూ ప్రాంతీయ విద్వేషా లను రెచ్చగొట్టి తన ఉనికిని కాపాడుకోవాలని చూస్తున్నా రని ఘాటుగా విమర్శించారు. ఇలాంటి అనాలోచిత చర్యల ను టిడిపి కార్యకర్తలు ఖండిం చాలని కోరారు.

## ఏజెన్సీ ప్రాంతంలో జీవో.3 ద్వారా ఉపాధ్యాయుల నియామకాలు, పదోన్నతులు చేపట్టాలి

**- టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ ఈరు నాయక్**

**కామేపల్లి, ఆగష్టు 2 ప్రభాతవార్త:**

ఏజెన్సీ ప్రాంతంలో జీ వో.3 ద్వారా స్థానిక గిరిజన ఉపాధ్యాయుల నియామకా లు,పదోన్నతుల ప్రక్రియను చేపట్టాలని టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ ఈరు నాయక్ డిమాండ్ చేశారు.కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామంలో శనివా రం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించా రు.ఎస్సీ,ఎస్టి ఉపాధ్యాయులు లెక్కకు మించి ఉన్నారని రిజర్వేషన్ పాటించకపోవ డంతో వారికి పదోన్నతులలో అన్యాయం జరుగుతుందని వాపోయారు.ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.డీఎస్సీ 2000,2001,2002 లో అన్ట్రైడ్ గా నియామకం పొందిన ఉపాధ్యాయులకు నియామకపు తేదీ నుంచి సీనియారిటీ లెక్కించి పదోన్నతులు కల్పించాలని కోరారు.అండ్ ట్రైన్డ్ గా నియామకం పొందిన ఉపాధ్యాయులకు జీ వో 69 ఆధారంగా ఆ కాలానికి నోషల్ ఇంక్రిమెంట్ ఇవ్వడం జరిగింద ని అదేవిధంగా నియామకపు తేదీ నుంచి రెగ్యులర్ స్కేల్ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు.శిక్షణ కాలానికి అప్రెంటిషిప్ పీరియడ్ గా పెన్షన్ కూడా సీనియారిటీ లెక్కిస్తున్నారని ఈ నేపథ్యంలో సీనియారిటీని పూర్తిగా లెక్కి స్తూ పదోన్నతులు కల్పించి రాష్ట్రంలో 6000 మంది ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కొంతమంది ఉపాధ్యాయులు అత్యుత్సా హం చూపించి మేము ముందుగా శిక్షణ పూర్తి చేసినం కాబట్టి మా సీనియారిటీ అక్క డ నుంచి లెక్కించి మాకు పదోన్నతులు కావాలని తీసుకురావడం జరిగిందని తెలిపారు.కొంతమంది వల్ల రాష్ట్రంలో సుమారు 6000 మంది ఉపాధ్యాయులు సీనియారిటీ కోల్పోయి 25 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకొని,జూనియర్ ఉపాధ్యా యుల కంటే సీనియార్టీ లిస్టు లో వెనకబాటులో ఉండటం బాధాకరమైన విషయం అన్నా రు.స్పెషల్ టీచర్లను దృష్టిలో ఉంచుకొని వారి విధానాన్ని ఈ అన్ ట్రైన్డ్ ఉపాధ్యాయుల మీద రుద్దకుండా నియామకపు తేదీ నుండి సర్వీస్ పైగా తీసు కొని పదోన్నతులు కల్పించాల ని అధికారులను డిమాండ్ చేశారు.ఆయా అంశాలను దృష్టిలో పెట్టుకొని పదోన్నతు లు ఇవ్వడానికి ప్రయత్నిస్తే టీఎస్ టిటిఎఫ్ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరించా రు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మంగ్య నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాపా లాల్, రమేష్, కిషన్, దేవ సింగ్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## ప్రసవించిన ప్రతి తల్లి బిడ్డకు ముర్రుపాలు పట్టించాలి

**తల్లాడ, ఆగస్టు 02, ప్రభాతవార్త :**



ప్రసవించిన ప్రతి తల్లి బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని అంగన్‌వాడి సర్కిల్ సూపర్‌వైజర్ కె.సత్యవతి అన్నారు. శనివారం తల్లాడ మండలం గోపాలపేటలో జరిగిన అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్స వాల్లో భాగంగా ఆమె మాట్లాడుతూ రోగ నిరోధక శక్తి తల్లిపాలలో ఉందని, కేవలం ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు పట్టించాలని, రెండు సంవత్స రాల వరకు తల్లిపాలు పట్టించాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని,అంగన్‌వాడీలో పౌష్టికాహారం తీసుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా పిల్లల బరువును తెలుసుకున్నారు. ఎఎన్ఎం విజయలక్ష్మి మాట్లాడుతూ పిల్లలకు సక్రమంగా టీకాలు వేయించాలని, సీజనల్ వ్యాధులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ సుశీల, ఆయా పుల్లమ్మ, ఆశా శాంతి కుమారి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## అమ్మ పాలు శిశువులకు సంజీవని లాంటివి

**- తల్లి ముర్రుపాలే బిడ్డకు మొదటి టీకా**

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ లలితమ్మ**

**కామేపల్లి, ఆగష్టు 2 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం రాయిగూడెం అంగన్వాడీ కేం ద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్స వాలను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాధాన్యతను చాటుతూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సూపర్వైజర్ వి.లలితమ్మ మాట్లాడుతూ తల్లి ముర్రుపాలె బిడ్డకు మొదటి టీకా అన్నారు. బిడ్డకు తల్లిపాలే ఎంతో శ్రేయస్కరం అన్నారు. అమ్మ పాలు బిడ్డకు అమృతంతో సమానమని స్పష్టం చేశారు. గృహ సందర్శనలు చేసి ఈ మేరకు తలులకు అవగాహన కల్పించారు.పిల్లలు బరువు, ఎత్తు తూచి పిల్లల పోషణ స్థితి పై తల్లులకు తెలియజేశా రు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యుడు శ్రీనివాస్,ఏఎన్ఎం లు ముంతాజ్,గురవమ్మ,ఆశా కార్యకర్త కోటమ్మ,అంగన్వాడీ టీచర్ కమలమ్మ,హెల్పర్ అవంతిక,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు...

## - సింగరేణిచే రూ.3 లక్షలు విలువైన సామాగ్రి

## విద్యార్థులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

సత్తుపల్లి ఆగస్టు2 ప్రభాతవార్త :



ప్రైవేటు పాఠశాలల్లో వసతి సౌకర్యాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా సింగరేణి ఆర్థిక సహాయ సహకారాలతో మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్ లు అన్నారు. సత్తుపల్లి మండలం సింగరేణి ప్రభావిత గ్రామమైన కిష్టారం గ్రామంలో మూడు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు, కొత్తగూడెం సింగరేణి జిఎం ఎం సాలెం రాజు ఆదేశాలు మేరకు కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎంవీ నరసింహారావు ఆధ్వర్యంలో మూడు లక్షల



రూపాయల సి ఎస్ ఆర్ నిధులతో పాఠశాలలకు ఫర్నిచర్ ను ఎమ్మెల్యే దంపతులచే శనివారం అందజేయడం జరిగింది. ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు ఏ విధమైనటువంటి సౌకర్యాలు కల్పిస్తున్నారో, ప్రభుత్వ పాఠశాలలో కూడా సింగరేణి వారి ఆర్థిక సహాయ సహకారాలతో విద్యార్థిని విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు, గురువులకు, తల్లిదండ్రులకు, పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే దంపతులు విద్యార్థిని విద్యార్థులను కోరారు. ఈరోజు సింగరేణి సిఎస్ఆర్ నిధులతో విద్యార్థులు కూర్చోవడానికి అనువుగా కుర్చీలు, టేబుల్స్, పాఠశాల సామాగ్రి భద్రపరచుకోవడానికి బీరువాలు, అలమరాలు వితరణగా సింగరేణి అందించడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కిష్టారం ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావును ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, నరుకుళ్ళ అప్పారావు, నరుకుల్ల రవి, ఎం.ఈ.ఓ ఎన్.రాజేశ్వరరావు, గ్రామ కార్యదర్శి ఎం.వి రమణ, ప్రధానోపాధ్యాయులు కొండా ప్రభుదాసు, భాస్కరరావు, మాధవి లత, ఉపాధ్యాయులు ఎం.శ్రీలత, లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ రేణుక ఈశ్వర్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం...

## - తల్లిపాల వారోత్సవాల్లో డాక్టర్ అవినాష్...

సత్తుపల్లి ఆగస్టు 2 ప్రభాతవార్త :

సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గంగారం సర్కిల్ సూపర్వైజర్ గంగాజలం ఆధ్వర్యంలో శనివారం తాళ్లమడ్ల గ్రామంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గంగారం ప్రాథమిక వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అవినాష్ హాజరై బిడ్డ పుట్టంగానే తల్లిపాలు తాగించటం వల్ల ఆ పాలలో ఎంతో వ్యాధి నిరోధిక శక్తి ఉంటుందని పిల్లలు ఆరోగ్యంగా పుష్టిగా ఉంటారని ఆయన అన్నారు. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు అందించడం వల్ల బిడ్డ ఎంతో ఆరోగ్యవంతంగా ఉంటాడని తల్లిపాల యొక్క ఉపయోగాలు ఆవశ్యత గురించి డాక్టర్ అవినాష్ వివరించారు. అనంతరం అంగన్వాడి



కేంద్రం నుండి తల్లిపాల యొక్క ఆవశ్యకత గురించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ గంగాజలం హెచ్ వి శారారాణి, స్కూల్ హెచ్ఎం నరసింహారావు స్కూల్ టీచర్ లక్ష్మీ, అంగన్వాడీ టీచర్స్ సత్యవేణి, నాగలక్ష్మి, ఏఎన్ఎం నాగమణి, ఆశ కృష్ణవేణి, హాజరైనారు.

# విద్యార్థులకు 5 వేలు విలువైన బ్యాగులు, పలకలు అందించిన ఎన్నారై

సత్తుపల్లి ఆగస్టు 2 ప్రభాతవార్త :

సత్తుపల్లి మండలం బాసారం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ఎన్ఆర్ఐ చాడా స్రవంతి నిఖిల్ ( అమెరికా) కుమార్తె తార జన్మదిన సందర్భంగా శనివారం పై పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ తార గుర్తింపుగా పాఠశాలలోని చిన్నారి విద్యార్థినీ విద్యార్థులకు 5000 రూపాయలు విలువైన బ్యాగులు పలకలు, బలపాలు తాత అమ్మమ్మ గాదె నరసింహారెడ్డి అరుణ వారి ఆధ్వర్యంలో ఫర్నిచర్ ను విద్యార్థులకు అందజేయడం జరిగింది. నవ చైతన్య సంస్థ అధ్యక్ష కార్యదర్శులు గాదె



నరసింహారెడ్డి తోట కిరణా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హెచ్ఎం సత్తారు విశ్రాంతి హెచ్ఎం ఐ వెంకటేశ్వరావు అంగన్వాడి టీచర్ హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

## - ప్రతిపేదవానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 02 :

అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్రప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని చేపట్టిందని, అర్హులైన పేదలందరికి దశలవారీగా ఇండ్లు మంజూరుచేస్తామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలం సమితిసింగారం పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. అనతంరం ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా సమితిసింగారం పంచాయతీ పరిధిలో 80ఇండ్లు మంజూరయ్యాయని, రూ.4కోట్ల వ్యయంతో రాష్ట్రప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తుందన్నారు. ప్రతిపేదవానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే కాంగ్రెస్ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్ని ఇండ్లు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఎంపీవో పి.వెంకటేశ్వర్లు, ఏఈ రామారావు, మణుగూరు మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, సౌజన్య, తరుణ్రెడ్డి, సుబ్బారెడ్డి, గాండ్ల సురేష్, గణేష్రెడ్డి, కొమరం రామ్మూర్తి, సాంబశివరావు, తమ్మిశెట్టి సాంబ తదితరులు పాల్గొన్నారు.



## - అంతర్గత సీసీరోడ్ల ప్రారంభోత్సవం

మణుగూరు మండలంలోని సమితిసింగారం పంచాయతీలో నూతనంగా రూ.40లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీరోడ్లను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం ప్రారంభించారు. ప్రతి గ్రామంలో అంతర్గతరోడ్లను, డ్రైనేజీలను నిర్మించేందుకు రాష్ట్రప్రభుత్వం పెద్దఎత్తున నిధులు ఖర్చుచేస్తుందని, ప్రతిరోడ్లును అద్దంలా తయారుచేస్తానని ఆయన అన్నారు. కొత్తరోడ్లకు అధికారులు వెంటనే ప్రతిపాధనలు తయారుచేయాలని, వాటికి నిధులు తీసుకువస్తానని ఆయన తెలిపారు.




# డ్రైనేజీలు లేక నిల్వ ఉంటున్న మురుగునీరు

## - పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు

వేంసూర్, ఆగస్టు 2, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన వేంసూర్ లోని బీసీ కాలనీ వద్ద మురికి నీరు నిల్వ ఉండడంతో విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.మురికి నీరు డ్రైనేజీలు లేని కారణంగా మురికి నీరు అలానే ఉంటున్నాయని,బ్లీచింగ్ పౌడర్,చల్లించాల్సి న అవసరం ఉన్నందున దోమల బెడద ఎక్కువైందని,గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.దోమల వల్ల డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు వ్యాపించే అవకాశం ఉందని,సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని,మండలానికి చెందిన అధికారులు పారిశుద్ధం లోపించినందున పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇలా ఉంటే గ్రామంలో డెంగ్యూ విష జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున పంచాయతీలో పారిశుధ్య పనులు చేపట్టాలని అదేవిధంగా మురికి గుంతలలో,వీధులలో బ్లీచింగ్ పౌడర్ దోమల నివారణకు సానిటైజర్ ద్రావణాన్ని పిచికారి చేయించాలని,రోడ్లకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తీయించాలని గ్రామ ప్రజలు అధికారులను ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

# ఫారెస్ట్, రెవెన్యూ అధికారుల జాయింట్ సర్వే

పెనుబల్లి, ఆగస్టు 02, ప్రభాతవార్త:




పెనుబల్లి మండలంలోని తాళ్ళపెంట ఈస్ట్ బీట్, లింగగూడెం బీట్ పరిధిలోని అటవీ భూమిలో లింగగూడెం గ్రామానికి చెందిన కొందరు గ్రామస్థులు పోడు వ్యవసాయానికి ప్రయత్నిస్తుండగా కొంత కాలంగా అటవీ అధికారులు వారిని అడ్డుకుంటున్నారు. దీంతో వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో శనివారం పోలీస్ వారి సమక్షంలో ఫారెస్ట్, రెవెన్యూ అధికారుల జాయింట్ సర్వే జరిగింది. ఈ సర్వేలో ఫారెస్ట్ అధికారులు అట్టి పోడు వ్యవసాయానికి ప్రయత్నిస్తున్న భూమి అటవీ భూమి అని ఆధారాలు సమర్పించారు. వాటిని రెవెన్యూ అధికారులు సమీక్షించి ఇది రిజర్వ్ ఫారెస్ట్ అని తెలిపారు. అదే విధంగా ఈ భూమికి సంబంధించి మీ వద్ద ఏదైనా పట్టా కాని, లేదా మీరు చెప్తున్నట్లుగా గత 20 ఏళ్ళ నుంచి మీరు ఇక్కడ పోడు వ్యవసాయ చేస్తున్నట్లుగా మీ వద్ద ఏదైనా ఆధారాలు ఉంటే సమర్పించాలని రెవెన్యూ అధికారులు పోడు వ్యవసాయదారులు అడగగా వారు దానికి నాలుగు రోజులు సమయం కావాలని అడిగారు. దీంతో జాయింట్ సర్వే జరిగి విషయంలో ఒక్క కొలిక్కి వచ్చే వరకు ఇటు పోడు వ్యవసాయదారులు, అటవీ అధికారులు ఈ భూమిలో ఎలాంటి కార్యకలాపాలు చేయరాదని పోలీస్ వారు సూచించారు. దీనికి ఇరు వర్గాల వారు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఫారెస్ట్ రేంజర్ ఉమ, ఎస్సై వెంకటేష్, రెవెన్యూ సర్వేయర్ ఈశ్వరీ, రెవెన్యూ ఇన్స్పెక్టర్, పోలీస్, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో 200 మామిడి మొక్కలు పంపిణీ

**నేలకొండపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

బోదులబండ, పైనంపల్లి గ్రామాలలో శనివారం భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు ఏటుకూరి వెంకట రామారావు 200 మామిడి మొక్కలను పంపిణీ చేసారు. ఈ మామిడి మొక్కలను దాత ఒరుగంటి నారాయణరావు అందజేసారు. ఈ కార్యక్రమంలో భక్త రామదాసు సర్వీస్ సొసైటి కార్యదర్శి జివి రమణగుప్తా ,కోశాధికారి దండ రవీంద్రబాబు, సొసైటి సభ్యులు కొంగర నారాయణరావు, పచ్చా తిరుపతయ్య, గేల్లా జగన్ మోహనరావు, చిట్ల భాస్కర్ రెడ్డి, వెల్లంపల్లి శ్రీనివాసరావు, పొన్నగాని శ్రీనివాసరావు, వల్లంచెట్ల భాస్కరరావు ,ఎలమద్ది లెనిన్ ఎర్ర సైదయ్య,



వెంకటేశ్వర్లు, చిన్ని కృష్ణ, మాజీ జెడ్పిటిసి మీసా ముత్తయ్య, మీసా రంగారావు, షేక్ .అహ్మద్, షేక్ ఖాసీంసాహెబ్, బండారుపల్లి నాగేశ్వరావు, జగదీష్, డాక్టర్ రవి , మారగాని యాదగిరి, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.




## అమెరికా ఆర్థిక పెత్తనంపై మోడీ మౌనం వీడాలి

- జాతీయసంఘాల ఆధ్వర్యంలో క్విట్ ఇండియా పిలుపు
- ఇష్టరాజ్యంగా సుంకాల విధింపు దేనికి సంకేతం..
- ప్రపంచ దేశాలపై అమెరికా ఆదిపత్యం వ్యతిరేకించాలి
- దేశంలో రైతు పరిస్థితి దారుణంగా తయారైంది
- ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో దశలవారీ ఉద్యమం
- మీడియా సమావేశంలో రాష్ట్ర నాయకులు వీ.కోటేశ్వరరావు

**కూసుమంచి, ఆగస్టు2 (ప్రభాతవార్త) :**

ప్రపంచ దేశాలపై అమెరికా ఆర్థికపెత్తనం చెలాయిస్తుందని, భారతదేశంపై 25శాతం సుకాలు విధించడం అందులో భాగమేనని, దానిని వ్యతిరేకించాల్సిన ప్రధాని మోడీ మోనం వీడాలని అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వీ కోటేశ్వరరావు అన్నారు. శనివారం కూసుమంచి మండలం పాలేరు గ్రామంలోని బీవీరెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో అమెరికా దేశం 100 దేశాల మీద విధించిన సుంకాలకు వ్యతిరేకంగా ఆగస్టు 13న ఎస్కేయం ఆధ్వర్యంలో క్విట్ ఇండియా కార్యక్రమానికి పిలుపు ఇస్తున్నట్లు కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. అభివృద్ధి చెందుతున్న దేశాల మీద అమెరికా దేశం ముఖ్యంగా భారతదేశం మీద 25 శాతం సుంకం విధించిందని దీనివలన మన దేశం లక్షల కోట్ల రూపాయల ఆదాయం కోల్పోతాం అన్నారు. ముఖ్యంగా నూతనవ్యవసాయ మార్కెట్ విధానం వలన రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు రాకుండా కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో రద్దు చేసిన మూడు రకాల చట్టాలను వేరే రూపంలో తిరిగి అమలు చేస్తుందని, ఇది అమలైతే రైతులకు చాలా నష్టం జరుగుతుందని తెలిపారు. అందుకే ఆగస్టు 5 నుండి 13 వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమెరికా దేశ అంతర్జాతీయ సుంకాలకు వ్యతిరేకంగా కలిసి వచ్చే శక్తులతో కలుపుకొని పోరాటం ఆగస్టు 13న జరిగే క్విట్ ఇండియా డే ను జయప్రదం



చేయాలని తెలిపారు. ఇంకా ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో భారతదేశంలో వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసిందని, దీనికి వ్యతిరేకంగా ఢిల్లీలో రైతులు 13 నెలలు చేసిన ఆందోళనకు భయపడిన ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కు తీసుకుందని, మళ్లీ తిరిగి దానినే వేరే రూపంలో ముందుకు తీసుకొస్తుందని దీనిని భారత దేశంలో రైతాంగం అర్థం చేసుకుందని దానికి వ్యతిరేకంగా పోరాటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో యూరియా కొరత ఉన్న రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్న పట్టించు కోవడంలేదని అసలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలో ఎంత మంది రైతులు ఎన్ని లక్షల ఎకరాలు సాగు చేస్తున్నారని లెక్కలు వేయకుండా యూరియా కొరత సృష్టిస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొత్తం వ్యవసాయాన్ని అంచినా చేసి తగిన విధంగా యూరియా కొరత లేకుండా అందించాలని కోరారు. అంతేకాకుండా టైగర్ జోన్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అనేకమంది ప్రజలను ఖాళీలు చేయిస్తున్నాయి. దీని వెంటనే ఆపాలని, ఉపాధి హామీ పథకంలో సరైన ఏర్పాట్లు చేయకుండా పనిచేసిన వారికి నిధులు ఆలస్యం చేస్తున్నారని రోజుకు ఆరు వందల రూపాయల కూలీ గిట్టుబాటు అయ్యే విధంగా కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు బ్యాంకు రుణాలు బేషరతుగా ఇవ్వాలని రైతులకు అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ముఖ్యంగా కౌలు రైతులని ఆదుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం వైఫల్యం చెందిందని సాధారణ రైతులకు వర్తించే పథకాలు అన్నిటిని కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌని ఐలయ్య, డేవిడ్ కుమార్, బజ్జూరి వెంకటరామిరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు ఐలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు, తుపాకుల నాగేశ్వరావు, వేల్పూర్ భూమయ్య, గుజ్జు దేవేందర్, జీ సకురు, జడ సత్యనారాయణ, ఎస్కే కాసిం, రాజేంద్రప్రసాద్, వై ప్రకాష్, కలకొండ సురేష్, ఎస్.నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 6న వంటలు బంద్

- ఎంఈఓకు సమ్మె నోటీసు అందజేత
- వంట కార్మికులను తొలగించకుండా ఉత్తర్వులు జారీ చేయాలి : విజయలక్ష్మి

**కూసుమంచి, ఆగస్టు 2 (ప్రభాతవార్త) :**



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల సాధనకై రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 6 వ తేదీన వంటలు బంద్ చేసి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి వంట కార్మికులు తరలిరావాలని తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి అన్నారు. ఈ మేరకు శనివారం కూసుమంచి మండల విద్యాశాఖ అధికారి రాయల వీరస్వామికి కార్మికులతో కలిసి సమ్మె నోటీసును అందజేశారు. అనంతరం ఎంఈఓ తో సమావేశమై మండలంలో వంట కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో వంట కార్మికురాలుపై హెచ్ఎం ఆరోపణలు చేయడంతో కార్మికురాలతో మాట్లాడి ఉపాధ్యాయుడి పై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ ను డిమాండ్ చేశారు. ఈశ్వరమాదారం ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను ఎలాంటి కారణాలు లేకుండా తొలగించారని వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పథకంలో పనిచేస్తున్న వంట కార్మికులను రాజకీయ ఇతరత్రా కారణాలవల్ల తొలగిస్తున్నారని అలా తొలగించకుండా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని అన్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించాలని అన్నారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సంఘం మండల అధ్యక్షురాలు నెల్లూరు కోటమ్మను పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి గుండెపంగు మల్లేష్, సంఘం మండల కార్యదర్శి మండవ కృష్ణకుమారి పాల్గొన్నారు.

## కోక్యాతండ నివాసికి పీహెచ్‌డీ ప్రదానం

**కూసుమంచి, ఆగస్టు 2 (ప్రభాతవార్త) :**

ఇంగ్లీష్ అండ్ విదేశీ భాషల విశ్వవిద్యాలయం హైదరాబాద్, హిస్పానిక్ అధ్యయనాల విభాగంలో పరిశోధక విద్యార్థి హాలావత్ రాజేష్ పీహెచ్డీ డిగ్రీ పొందినట్లు తెలిపారు. రాజేష్ కోక్యతండ గ్రామం, కూసుమంచి మండలం ఖమ్మం జిల్లాకు చెందిన గిరిజన బిడ్డ కావడం గర్వకారణంగా ఉందని పలువురు అభినందించారు. రాజేష్ స్పానిష్ భాషలో లాటిన్ అమెరికా అండ్ భారతదేశం (తెలుగు) నుండి ఎంచుకున్న నవలల పర్యావరణ విమర్శనాత్మక విశ్లేషణ : ఒక తులనాత్మక అధ్యయనం అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను రాజేష్ కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు ఇంగ్లీష్ అండ్ విదేశీ భాషల విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి తెలిపారు. ఇంగ్లీష్ అండ్ విదేశీ భాషల విశ్వవిద్యాలయంలో స్పానిష్ విభాగంలో



అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అశ్వని కుమార్ పర్యవేక్షణలో రాజేష్ తన పీహెచ్ డీ పూర్తి చేశారు. ఇతను ఈ విభాగం నుండి వచ్చిన మొదటి తెలుగు పరిశోధక విద్యార్థి కావడం విశేషం. ఆ విభాగం హెచ్ఓడి టీ వాణి మాట్లాడుతూ..రాజేష్ పరిశోధన గూర్చి తమ విభాగం చాలా గర్వపడుతుందని, ఆయన పరిశోధనను కొనియాడారు, తమ శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి గ్రామ, మండల వాసులు హలవత్ శంకర్ నాయక్, హాలావత్ నాగేశ్వరరావు, హలవత్ కృష్ణ, భానోత్ సైదా నాయక్, హాలావత్ నరసింహ నాయక్, హాలావత్ చాంప్ల, మహమ్మద్ రఫీ పలువురు అభినందించారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కందాళ

**నేలకొండపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త :**



నేలకొండపల్లి గ్రామానికి చెందిన పేరాల సత్యనారాయణ (గాంధీ) మనుమడు నాగులవంచ ప్రకాషరావు, లక్ష్మీనిఖిల దంపతుల కుమారుడు హన్విత్ రామ్ మొదటి పుట్టినరోజు వేడుకలలో శనివారం పాల్గొన్న పాలేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందర్ రెడ్డి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పుట్టినరోజు జరుపుకున్న చిన్నారి ఆయుః ఆరోగ్యాలతో ఉండాలని ఆయన దీవించారు. ఈ వేడుకలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల కార్యదర్శి వెన్నబోయిన శీను, జడ్పీ మాజీ వైస్ ప్రెసిడెంట్ మరికంటి ధనలక్ష్మి, పైనంపల్లి, నేలకొండపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, షేక్.హుస్సేన్, గొలుసు రవి, అనగాని నర్సింహారావు, కమదన ప్రవీణ్, పగిడిమర్రి అజయ్, కొండ కనక ప్రసాద్, లింగం యలమంద , దాసరి ఉదయ్, కాసాని వెంకటేష్, కుక్కల సామేలు, సాగి రామారావు, శీలం వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రాయల

**నేలకొండపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:**



ఇటీవల కొనాయిగూడెం గ్రామంలో మృతి చెందిన వడ్డే భాగ్యమ్మ మృతిని వ ్ర ర న ్ క ర ిం చ ు కొ ని శనివారం జరిగిన దశదిన కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకు ముందు మృతురాలు వడ్డే భాగ్యమ్మ చిత్రపటం వద్ద వారు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, మండల కాంగ్రెస్ నాయకులు జంగం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలకు అడ్డాగా డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం

**డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్టిఐ కమీషనర్**

**ఆర్టిఐ కమీషనర్ తనిఖీకి వస్తున్న విషయం తెలుసుకొని పరారైన అధికారులు**





**ఖమ్మం ఆగస్టు 2, ప్రభాత వార్త:**
అవినీతి అక్రమాలకు అడ్డాగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం తయారైంది. పైసలు లేనిదే ఫైలు కదలని పరిస్థితి నెలకొంది. ప్రైవేటు హాస్పటల్లో నిర్వహణలో లోపాలను కొందరు వైద్యానికి శాఖ అధికారులు క్యాష్ గా మలుచుకుంటున్నారు. డి ఎం అండ్ హెచ్ ఓ పేరుతో కొందరు కిందిస్థాయి అధికారులు చేయి చాచే ధోరణితో వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు తీవ్రస్థాయిలో వ్యక్తమవుతున్నాయి. టెంపర్ వరి పర్మిషన్ కోసం అదేవిధంగా పర్మినెంట్ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకుంటే చాలు సకాలంలో సర్టిఫికెట్లు ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తూ పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వ్యవహారం చర్చిని అంశంగా మారుతుంది. కింది స్థాయి అధికారులకు ఫైలు ఇచ్చామంటే చాలు.. అది భద్రంగా ఉంటుందో లేదో కూడా తెలియని దైన్యస్థితి ఇక్కడ ఏర్పడింది. కార్యాలయానికి వచ్చే వారి పట్ల కొందరు వైద్య అధికారులు చులకనగా చూస్తూ దుర్భాషలాడే పరిస్థితులకు దారితీస్తున్నాయి అంటే ఈ కార్యాలయం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. సమాచార హక్కు చట్టం ప్రకారం ఎవరైనా దరఖాస్తు చేస్తే కనీసం సమాచారం ఇవ్వకపోగా వారి పట్ల నిరక్ష్యంగా వ్యవహరించడం నెలలు తరబడి ఇబ్బందులకు గురి చేయటం ఒకరిపై మరొకరు చెప్పుకోవటం, తమ పరిధి కాదంటూ పలానా అధికారి అందుబాటులో లేదంటూ తమ వద్ద సమాచారం లేదంటూ నిరక్ష్యప్పు సమాధానం ఇస్తున్నారు. ఇటీవల సీఎం ఆర్ అఫ్ బిల్లుల వ్యవహాగంలో అక్రమాలకు పాల్పడినట్లు కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల జాబితాను విడుదల చేశారు. ఆయా హాస్పటల్స్ ఎక్కడ ఉన్నాయో కూడా ఈ కార్యాలయ అధికారులకు తెలియక పోవడం విస్మయాన్ని గురిచేస్తున్నాయి. పలానా హాస్పిటల్ అడ్రస్ ఎక్కడుందో కూడా ఈ కార్యాలయ సిబ్బందికి తెలియకపోవడం విశేషం. హాస్పిటల్ నిర్వాహణలో లోపాలను కొందరు అధికారులు క్యాష్ గా మలుచుకుంటూ పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు తీవ్రస్థాయిలో వ్యక్తమవుతున్నాయి. ప్రైవేటు హాస్పిటల్స్ అంశాల్లో ఫైల్స్ చక్క పెట్టాల్సిన ఓ కింది స్థాయి అధికారి తన వద్ద ఫైల్స్ పెట్టుకోని తమ వద్ద సమాచారం లేదంటూ నిరక్ష్యప్పు సమాధానం ఇస్తున్నారు. సమాచారం కోసం తన వద్దకు వచ్చే వారి పట్ల దురుసుగా వ్యవహరించడం డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం వివాదాలకు కేంద్ర బిందువుగా మారే ప్రమాదం లేకపోలేదు. త్వరలో రిటైర్మెంట్ కానున్న ఓ కింది అధికారి కూడా ప్రైవేట్ హాస్పటల్ వ్యవహారంలో లోపాలను ప్రస్తావిస్తూ నాలుగు రాళ్ల వెనకేసుకుంటున్నారానే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వివాదాలకు కేంద్ర బంధువుగా ఉన్న డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం లో ఆర్టిఐ కమిషనర్ కలెక్టరేట్ లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్టిఐ కమిషనర్ పి. వి. శ్రీనివాస్ వస్తున్న విషయం తెలుసుకున్న అధికారులు ఆయా పరిసరాల్లో కనిపించకుండా పరారయ్యారు. ప్రైవేట్ హాస్పటల్ విభాగాలను పరిశీలించే అధికారులు అ ప్రాంతంలో కనిపించకుండా పరారయ్యారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయానికి తాళం వేసి ఉండడాన్ని గమనించి,డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బి కళావతి బాయి కి కమిషనర్ ఫోన్ చేసి ఎక్కడ ఉన్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ వస్తున్న విషయం తెలిసి కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఆయన తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. ఈ సందర్భంగా ఆర్. టి. ఐ కమిషనర్ పీవీ శ్రీనివాస్ మాట్లాడుతూ...ప్రతి కార్యాలయంలో 4(1)బి వివరాలు ప్రదర్శించాలని అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలోని ఆర్టిఐ సంబంధిత రిజిస్టర్ లను, వచ్చిన దరఖాస్తులను, పంపిన సమాధానాలను పరిశీలించారు. అనంతరం జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో ఇంటరాక్ట్ అయ్యారు. సమాచార హక్కు చట్టంపై గత కొన్ని రోజులుగా నిర్లిప్తత ఏర్పడినట్లు భావం అందరిలో వచ్చిందని, 2 సంవత్సరాల పాటు ఆర్టిఐ కమీషనర్ నియామకం కాకపోవడంతో 17 వేల కేసులు పెండింగ్ ఉన్నాయని అన్నారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కారం చేయడంతో పాటు అధికారులలో ఉన్న నిర్లిప్తత తొలగించాలనే ఉద్దేశ్యంతో జిల్లాల్లో పర్యటన చేపట్టామని అన్నారు. మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు పర్యటించామని అన్నారు. ఆర్టిఐ చట్టంపై జిల్లా అధికారులకు అవగాహన కల్పించామని అన్నారు. నేడు ఖమ్మం జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి కార్యాలయాన్ని పరిశీలించామని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి, సహాయ ప్రజా సమాచార అధికారి, మొదటి అప్పిలేట్ అథారటి ల పేర్లు, ఫోన్ నెంబర్ లతో కూడిన బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. 2005 పార్లమెంట్ ఆమోదించిన చట్టం ప్రకారం ప్రభుత్వ కార్యాలయంలో 4(1) బి చార్ట్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని, అటువంటి అంశాలను అధికారుల దృష్టికి తీసుకొని వస్తున్నామని అన్నారు. అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని, ఎవరికి భయపడాల్సిన అవసరం లేకుండా ప్రజలు కోరిన సమాచారం నిర్ణీత సమయంలో అందించాలని అన్నారు. ఆర్టిఐ చట్టం ప్రకారం అవగాహనతో అమలు చేస్తే అక్రమాలు తగ్గిపోతాయని అన్నారు. సంతాన సాఫల్య కేంద్రాలలో జరుగుతున్న అక్రమాల గురించి ఇటీవల వార్తలు వస్తున్నాయని, సమాచార హక్కు చట్టం ప్రకారం జిల్లాలో ఎన్ని సంతాన సాఫల్య కేంద్రాలు ఉన్నాయి, వాటి రిజిస్ట్రేషన్ ప్రక్రియ, నిబంధనలు పాటిస్తున్నాయా వంటి సమాచారం ప్రజలు తెలుసుకోవచ్చని అన్నారు. ప్రజలు సమాచారం అధికంగా తెలుసుకోవడం వల్ల జరిగే మోసాల నుంచి తప్పించుకోవచ్చని అన్నారు. సామాన్యుడు చేతిలో వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. జిల్లా అధికారులు సమాచార హక్కు చట్టాన్ని తప్పనిసరిగా పాటిస్తూ పారదర్శకంగా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ 'సింధూర్' బీజేపీ లబ్ధి కోసమే

**- సీఎం రేవంత్ హామీలను అమలు చేయాలి**
**- భారత్ పాక్ ల మధ్యవర్తిత్వం వహించింది ట్రంప్ కాదని చెప్పలేని స్థితిలో ప్రధాని ..**
**- బీహార్ లో ఈసీ తీరు సరిగా లేదని సుప్రీం కోర్టు చెప్పింది...**
**- విపక్ష సభ్యుల ప్రశ్నలకు ప్రభుత్వం వద్ద సమాధానం లేదు ..**

**కొత్తగూడెం, ఆగస్టు 2 – ప్రభాతవార్త:**
ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్ పై చేసిన దాడిని బీజేపీ తన రాజకీయ లబ్ధి కోసమే వాడుకుంటుందని, పెహల్గం దాడిలో పాల్గొన్న వాళ్లలో ఎంత మంది పాకిస్తాన్ ఉగ్రవాదులను చంపారో కేంద్ర ప్రభుత్వం చెప్పలేకపోతుందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సీపీఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ సింధూర్ పై విపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్రం వద్ద సరైన సమాధానం లేదని, ఎంత మంది పాకిస్తాన్ ఉగ్రవాదులను మట్టుపెట్టారో కూడా చెప్పలేని స్థితిలో మోడీ ఉన్నారని విమర్శించారు. మోడీ తన అనుకూల మీడియాతో ప్రపంచానికి అబద్ధాలు పల్లెవేశారని కానీ అంతర్జాతీయ ఛానెళ్లు భారత ప్రభుత్వ మీడియాను అవహేళన చేసాయని అన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ హిందూ, ముస్లిం లను రెచ్చగొడుతూ వక్ర బుద్ధిని చూపిస్తోందని ఆరోపించారు. భారత్ పాక్ యుద్ధం ను తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రచారం చేసుకున్నారని కానీ ఇది నిజామా ? అబద్ధమా ? అని విపక్ష సభ్యులు అడిగితే సమాధానం చెప్పలేకపోతున్నారని, సమాధానం దాటవేస్తున్నారని ఇది మోడీ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ట్రంప్ మోడీకి మిత్రుడైనప్పటికీ 25శాతం టారిఫ్ వేయడంలో వెనుకంజ వేయడం లేదన్నారు. ప్రస్తుతం బ్రిటన్ తో జీరో టారిఫ్ తో మోదీ ఒప్పందం చేసుకున్నారని ఇది భవిష్యత్తులో వ్యవసాయ ఆధారిత పంటలు, వస్తువులపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తోబీహార్ లో ఓటర్ల తొలగింపు పై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని , ఈ సీ, బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ను సీపీఎం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ముస్లిం, క్రిస్టియన్ ఓట్లను తగ్గించడమే లక్ష్యంగా బీజేపీ పని చేస్తుందని విమర్శించారు. సీ ఎం రేవంత్ రెడ్డి ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమయ్యారని, ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిందేనన్నారు. స్థానిక ఎన్నికలలో ప్రస్తుతం ఒంటరిగా వెళ్లే ఆలోచనలో ఉన్నామని అప్పటి పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సీ పీ ఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని ఏపీ లో కలిపిన అయిదు గ్రామాలను తిరిగి తీసుకురావడంపై దృష్టి పెట్టాలని ఆయనకు సూచించారు. ప్రస్తుత ప్లాన్ తో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్ట్ తో భద్రాచలం కు తీవ్ర ముప్పు పొంచి ఉందని భద్రాద్రి దేవాలయం కాపాడే బాధ్యత తీసుకోవాలని , ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారని నిజమైన అర్హులకే ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీ లకు 42శాతం రిజర్వేషన్ పై బీజేపీ దృష్టి సారించి అమలు పరిచే విధంగా కేంద్రంపై బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు ఒత్తిడి తేవాలన్నారు. సీతారామ ప్రాజెక్ట్ కు జిల్లా లోని ముగ్గురు మంత్రులు ఇప్పటికీ నాలుగు సార్లు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారని ఎద్దేవా చేశారు. పాత డిజైన్ ప్రకారమే ప్రాజెక్ట్ నిర్మించి ఈ ప్రాంత రైతాంగానికి నీళ్ళు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లా రైతులతో కలిసి అవసరమైతే ఆందోళనలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీ పీ ఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారి రవి కుమార్, సీ పీ ఎం జిల్లా కార్యదర్శి మెచ్చ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు యలమంచిలి రవి కుమార్, అన్నవరపు కనకయ్య, అన్నవరపు సత్యనారాయణ, ఏ జే రమేష్, ఎం.జ్యోతి, కారం పుల్లయ్య, ఎం బీ.నర్సా రెడ్డి, లక్కి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జైలులో ఉన్న ముద్దాయిల కేసుల అంతిమ తీర్పులకు సహకరించాలి

**- పోలీస్ అధికారులతో సమీక్షించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**

**కొత్తగూడెం లీగల్, ఆగస్టు 2 – ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలోని సమావేశ మందిరంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ జిల్లా పోలీస్ అధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ... జైలులో ఉన్న ముద్దాయిల కేసులను దశలవారీగా, రోజువారిగా సాక్ష్యాలు ప్రవేశపెట్టి అంతిమ తీర్పులకు సహకరించాలని, వారెంట్లు ఉన్న పెండింగ్ కేసులు వెంట వెంటనే అమలు పరచాలని తెలిపారు. పాత పెండింగ్ కేసులలో సాక్ష్యాలను తీసుకొని రావాలని, నూతనంగా నమోదైన కేసులలో వెంటనే ఛార్జ్ షీట్స్ దాఖలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి ఎస్. సరిత, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కే. కిరణ్ కుమార్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ ఎం.రాజేందర్ ,అదనపు సీనియర్ సివిల్ జడ్జి కర్నాటి కవిత, రెండవ అదనపు జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. రవి కుమార్, జిల్లా ఎస్పీ బిరుదు రాజు రోహిత్ రాజు, ఏ.ఎస్పీ విక్రమ్ కుమార్ సింగ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఏ పి పి లు,జిల్లాలోని డిఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు ,సబ్ ఇన్స్పెక్టర్లు ఫారెస్ట్ అధికారులు ,ఎక్సైజ్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, కోర్టు నోడల్ ఆఫీసర్, కోర్టు లైజాన్ ఆఫీసర్లు,పోలీస్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## ప్రతి ఐటీఐలో ఒక ఏటీసీ కేంద్రం

**- మణుగూరులో ఏటీసీ పోస్టర్‌ను ఆవిష్కరించిన పినపాక ఎమ్మెల్యే పాయం**



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 02 :**

ప్రతిఒక్క ప్రభుత్వ ఐటీఐలో రాష్ట్రప్రభుత్వం ఒక ఏటీసీ కేంద్రం ఏర్పాటుచేయడం జరిగిందని, ఈ ఏటీసీల్లో నేటి యువతకు కావాల్సి న ఆధునిక సాంకేతిక కోర్సు లు ఉన్నాయని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరులో ఏటీసీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి యువత పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలనే ఉద్ధేశ్యంతో రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏటీసీ కేంద్రాలను ఏర్పాటుచేస్తుందన్నారు. ఆయా కోర్సు ల్లో విద్యార్థులకు ప్రవేశాలు జరుగుతున్నాయన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జి.రవి, ఏటీవోలు ఎం.శ్రీనివాసరావు, జీవీ కృష్ణారావు, ఎ.నర్సయ్య, శివకుమార్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బహుళ అంతస్తుల నిర్మాణాలు నిలిపివేయాలి

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 02 :**



మణుగూరు మున్సిపాలిటీలో 1/70 చట్టానికి విరుద్ధంగా నిర్మిస్తున్న భారీ బహుళ అంతస్తుల నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని కోరుతూ ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు సోలం హరిశంకర్ ఆధ్వర్యంలో శనివారం మణుగూరు మున్సిపల్ కమిషనర్ ్ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. భారీ వ్యాపార సముదాయాల నిర్మాణాలు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయని, పట్టణంలోని ప్రధాన రహదారిలో నిర్మాణాలు జరుగుతున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాగబోయిన శ్రీను, చంతం చంద్రకళ, మడి రమేష్, కోండ్రు నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు చట్టాలను చుట్టాలు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సాగు న్యాయ యాత్ర

**- రైతులు చట్టాలపై అవగాహన అలవర్చుకొని వినియోగించుకొని అభివృద్ధి చెందాలి**

**- రైతాంగ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం దోహదం**

**- కామేపల్లి సాగు న్యాయయాత్ర సదస్సులో ఎమ్మెల్యే కోరం కనకయ్య, రైతు కమిషన్ సభ్యులు భూమి సునీల్, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి**

**కామేపల్లి,ఆగష్టు 2 ప్రభాతవార్త:**



రైతులకు చట్టాలను చుట్టాలు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సాగు న్యాయ యాత్రను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య,రాష్ట్ర అగ్రికల్చర్ రైతు కమిషన్ సభ్యులు భూమి సునీల్,రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి తెలిపారు.శనివారం కామేపల్లి రైతు వేదికలో నిర్వహించిన సాగు న్యాయ యాత్ర సదస్సులో వారు పాల్గొని ప్రసంగించారు.రైతులకు చట్టాలపై అవగాహన కల్పించడంతోపాటు రైతుల సాగుకు న్యాయ సేవలు అందించేందుకు సాగు న్యాయ యాత్ర నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి ద్వారా రై తుల అన్ని సమస్యలు పరిష్కరించటం జరుగుతుందని రైతులు అడిగిన ప్రశ్నలకు వారు సమాధానం చెప్పారు.రాష్ట్రంలో సర్వే నంబర్ల లో ఉన్న భూమి కంటే 1 లక్ష50 వేల ఎకరాలు అదనంగా గత ప్రభుత్వం రికార్డులలో ఎక్కిం చిందని వెల్లడించారు.భూభారతి చట్టం అన్ని సమస్యలను పరిష్కరిస్తుందని తెలిపారు.ఎంతోకాలంగా పోడు సాగు చేసుకుంటున్న భూము లు 7 లక్షల ఎకరాలు రెండు లక్షల మంది రైతుల పేరు మీద పట్టాలయ్యాయని మిగతా పోడు భూములు కూడ రికార్డులో ఎక్కాల్సి ఉందని వెల్లడించారు.తెలంగాణ ప్రభుత్వం రైతు కమిష న్ ఏర్పాటు చేసిందని నకిలీ విత్తనాల వల్ల నష్ట పోయిన రైతులకు కంపెనీల నుండి పరిహారం ఇప్పించడం జరుగుతుందన్నారు. రైతులు చట్టాలను వినియోగించుకొని అభివృద్ధి చెందాలని కోరారు.తొలుత పాత లింగాల,కొత్త లింగాలలో సాగు న్యాయ యాత్ర బృందం రైతుల పంట పొలాలను,నర్సరీలను పరిశీలించారు.రైతులను అడిగి సాగు వివరాలు పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకు న్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ సుధాకర్,ఎంపీడీవో జి.రవీందర్,అగ్రికల్చర్ ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు,మండల అగ్రికల్చర్ ఆఫీసర్ బి.తారా దేవి,ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.రాంబాబు,డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్,ఏపీఎం మాదా సు వెంకట రామారావు,కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు,కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,ఆ త్మ డైరెక్టర్ దమ్మాలపాటి సత్యనారాయణ,తోట కూరి శివయ్య,అగ్రికల్చర్ కమిషన్ ఓ ఎస్ డి హరిప్రసాద్,కెప్టెన్ బంజర మాజీ సర్పంచ్ అరెమ్ రవి,ఎంపీవో పి.ప్రభాకర్ రెడ్డి,ఏఈవోలు బి.శ్రీ కన్య,జి.ఉష,బి.జగదీశ్వర్,రవికుమార్,భాస్కర్, దీపక్ రెడ్డి,రైతులు,లీప్స్ సంస్థ ప్రతినిధులు గున్న రాజేందర్ రెడ్డి,అభిలాష్,ఆనంద్,ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య,రైతు కమిషన్ సభ్యులు ఎం.సునీల్,రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ని సెర్ప్ ఏపిఎం మాదాసు వెంకట రామారావు ఆధ్వర్యంలో సీసీలు కటికోల వీరభద్రం, పెరుగు మల్లయ్య,పి.శ్రీనివాస్,సరోజిని,ఇనపనూరి ప్రసాద్ తదితరులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.



## రాష్ట్ర స్థాయి పోటీలకు సానియా ఎంపిక..



**కొణిజర్ల జూలై 02 ప్రభాతవార్త:**

మండల పరిధిలో సింగరాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థిని షేక్ సానియా అండర్ 16 ఏజ్ గ్రూపులో రాష్ట్రస్థాయి పరుగు పందెం పోటీలకు ఎంపికైంది. ఖమ్మం జిల్లా కేంద్రంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ వారు శనివారం నిర్వహించిన అండర్ 16 ఏజ్ గ్రూపులో 600 మీటర్ల పరుగు పందెం పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఆగస్టు మూడో తేదీ ఆదివారం జహవర్ లాల్ నెహ్రూ స్టేడియం హనుమకొండలో జరిగేజరిగే రాష్ట్రస్థాయి పరుగు పందెం పోటీల్లో పాల్గొననుంది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకపుడి లక్ష్మీనారాయణ ఎస్ కే సానియాను , బాలికలోని నైపుణ్యాన్ని కనిపెట్టి పరుగు పందెం పోటీలకు తర్ఫీదునిచ్చిన ఫిజికల్ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వర్లును ప్రశంసించారు. వీరి ఇరువురిని, పాఠశాల ఉపాధ్యాయులు , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, గ్రామ పెద్దలు , తోటి విద్యార్థులు వారిని అభినందించారు.

## సీతాలక్ష్మీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాదిగ సంక్షేమ సంఘం నాయకులు



**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 2 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం పట్టణంలోనీ కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ స్వగృహంలో రామవరం మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకత్వం మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. స్వీట్లు తినిపించి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ వెంకన్న, జిల్లా కార్యదర్శి సామర్ల సమ్మయ్య, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బరిగెల భూపేష్ కుమార్, జిల్లా కోశాధికారి ఇండిగపల్లి శంకర్, చెరుపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే కళాశాల్లో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశం




**- విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ ఎన్నిక**

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 02(ప్రభాతవార్త):**

మహాత్మ జ్యోతిబాపులే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల్లో విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీని ఎన్నిక చేశారు.అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే సంక్షేమ గురుకుల కళాశాల్లో ప్రిన్సిపల్ ఎస్కే బురాన్ తల్లిదండ్రుల సమావేశాన్ని శనివారం నిర్వహించామన్నారు. కళాశాల్లో విద్యార్థులకు బోధిస్తున్న ప్రణాళిక,క్రమశిక్షణ,విద్య పరమైన అంశాలు,విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న వసతి సౌకర్యం,ఆరోగ్య జాగ్రత్తలుతో పాటు ఆహార జాబితాను ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులకు వివరించారని. తల్లిదండ్రులు కూడా వారి ఆలోచనలు పంచుకొని సానుకూలంగా స్పందించారన్నారు. 2025 26 విద్యాసంవత్సరానికి తల్లిదండ్రుల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని పేర్కొన్నారు.సమావేశానతరం విందు కార్యక్రమం జరిగిందన్నారు. తల్లిదండ్రుల సమావేశంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు 54 మంది పాల్గొన్నారని తెలియజేశారు.

## హార్వెస్ట్ పాఠశాలలో విద్యార్థుల ఎన్నికలు

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 2, ప్రభాతవార్త:**



విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి, ప్రజాస్వామ్య పద్ధతులలో విద్యార్థి నాయకులను ఎన్నుకోవడానికి తమ విద్యాసంస్థల్లో ప్రతి సంవత్సరం విద్యార్థి ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈ విద్యా సంవత్సరం కూడా ఈ.వి.ఎం. ఓటింగ్ విధానంలో విద్యార్థి ఎన్నికలు నిర్వహించడం జరిగిందని హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవి మారుత్ , ప్రిన్సిపల్ ఆర్ పార్వతి రెడ్డి అన్నారు.శనివారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన విద్యార్థి ఎన్నికల కోసం 4 పోలింగ్ బూతులను, 8 ఈ.వి.ఎం లను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య నిజమైన లాక్ సభ, శాసనసభ ఎన్నికలను తలపించే విధంగా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని వారు వివరించారు. ఈ ఎన్నికలలో విజేతలయిన వారిని హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవి మారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతి రెడ్డి అభినందిస్తూ, పారదర్శకంగా ఓటింగ్ నిర్వహించి భావి పౌరులైన నేటి విద్యార్థులకు ఎన్నికల నిర్వహణ పట్ల అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం పాఠశాలలో అమలుచేశామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చీఫ్ ఎలక్షన్ కమీషనర్గా సీనియర్ ఉపాధ్యాయులు సోషల్ డిపార్ట్మెంట్ హెడ్ వి.ఎస్.ఎన్. మూర్తి ,ఎలక్షన్ మెంబర్లుగా సోషల్ డిపార్ట్మెంట్ టీచర్స్ రాజరాజేశ్వరి, వేణుగోపాల్, రామారావు, షమీర్, వెంకటేశ్వర్లు, దాసు, నిర్మల, రూపాశ్రీ, ఆల్విన్ జిమ్మి , సుజాత వ్యవహరించారు. పోలింగ్ సిబ్బందిగా ఉ పాధ్యాయులు పాల్గొన్నారు.

